## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189


RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:61 | volume: 1, Issue:61 | శనివారం 27 సెప్టెంబర్ 2025 పేజీలు : 9 వెల : 3.00

## ఉక్రెయిన్‌పై ట్రంప్ వైఖరి మారిందనుకోవడం లేదు



ఉక్రెయిన్‌లో శాంతి స్థాపన దిశగా కృషి చేయడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇంకా కట్టుబడి వున్నారని తాము భావిస్తున్నామని క్రెమ్లిన్ గురువారం వ్యాఖ్యానించింది. ఈ వారం ప్రారంభంలో ఉక్రెయిన్‌కు అనుకూలంగా ట్రంప్ స్వరం మార్చిన నేపథ్యంలో క్రెమ్లిన్ ఈ వ్యాఖ్యలు చేసింది. రష్యా స్వాధీనం చేసుకున్న భూమిని కీవ్ తిరిగి హస్తగతం చేసుకోగలదని తాను భావిస్తున్నట్లు ట్రంప్ మంగళవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సమావేశానంతరం వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించేందుకు తగిన చర్యలు తీసుకోనందుకు రష్యా వైఖరి పట్ల ట్రంప్ చాలా అసహనంగా వున్నారని అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ బుధవారం విలేకర్లతో వ్యాఖ్యానించారు. విశ్వాసంతో రష్యా చర్చలు జరపకపోతే అది వారి దేశానికే మంచిది కాదని అధ్యక్షుడు స్పష్టం చేశారని, అంతేకానీ ఇదేమీ వైఖరి మార్చినట్లు కాదని వాన్స్ చెప్పారు. వాన్స్ వ్యాఖ్యల నేపథ్యంలో అమెరికా వైఖరి మారిందని భావిస్తున్నారా అని విలేకర్లు ప్రశ్నించగా, క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కొవ్ స్పందిస్తూ, అలా అనుకోవడం లేదని అన్నారు. ఉక్రెయిన్‌కు శాంతియుత పరిష్కారాన్ని కనుగొనే దిశగా కృషి చేయాలనే రాజకీయ సంకల్పంతోనే వాషింగ్టన్ ఇంకా వుందని తాము భావిస్తున్నామన్నారు.

## భారీ వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది

- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటోంది....
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి...



రాష్ట్రంలో రెండు రోజులుగా కురుస్తోన్న భారీ వర్షాల పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. రానున్న 24 గంటల్లో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు గారు, డీజీపీ జితేందర్ గారితో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు అప్రమత్తంగా ఉంటూ ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. గడిచిన 24 గంటల్లో భారీ వర్షాలు కురిసిన రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో చేపట్టాల్సిన చర్యలు, రాబోయే 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశాం. ఇరిగేషన్, రవాణా, విద్యుత్, హైడ్రా, జీహెచ్ఎంసీ, రెవెన్యూ విభాగాలు సమన్వయంతో పనిచేసి జనజీవనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించాము. వికారాబాద్ జిల్లాలో కురిసిన అతిభారీ వర్షాల వల్ల మూసీ నదిలోకి భారీ వరద వస్తుండడంతో నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి అవసరమైన చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించాము. ఇప్పటికే లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న55 మందిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మూసీ నదిలో నీటి ఉధృతి పెరుగుతున్ననేపథ్యంలో అధికారులు నిరంతరం పర్యవేక్షణలోనే ఉండాలని సూచించాము. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాలకు వస్తోన్న వరదను ముందుగానే అంచనా వేసి అంతే పరిమాణంలో ఈ రెండు జలాశయాల నుంచి దిగువకు నీటిని విడుదల చేయాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైతే షెల్టర్ హోమ్‌లను సిద్ధం చేసుకోవాలని ఆదేశించాము. ఇప్పటికే రాష్ట్రంలో చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నిండాయి. రాబోయే వర్షాల వల్ల చెరువులు, కుంటలకు గండ్లు పడకుండా నీటిపారుదల శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే లో-లెవెల్ కాజ్‌వేలు వద్ద ప్రమాదాలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలి. జలాశయాలు, జల వనరుల వద్ద సెల్ఫీలు దిగకుండా యువతను నివారించాలి. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రెస్క్యూ ఆపరేషన్ టీమ్ లు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించాలని అధికారులకు సూచించడం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

## జూబ్లీహిల్స్ బరిలో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు బీఆర్ఎస్ అభ్యర్థి ఖరారు...
- దివంగత మాగంటి గోపీనాథ్ అర్ధాంగి సునీతకు టికెట్...
- మాగంటి సేవలకు గుర్తింపుగా కుటుంబానికే అవకాశం...



జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికలో పోటీ చేసే తమ పార్టీ అభ్యర్థిని బీఆర్ఎస్ ఖరారు చేసింది. దివంగత సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అర్ధాంగి మాగంటి సునీతను అభ్యర్థిగా నిలబెడుతున్నట్లు పార్టీ అధినేత కేసీఆర్ అధికారికంగా ప్రకటించారు. మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్టీలో సీనియర్ నేతగా, నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందిన గోపీనాథ్ కుటుంబానికే ప్రాధాన్యత ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకత్వం నిర్ణయించింది. పార్టీకి, జూబ్లీహిల్స్ ప్రజలకు మాగంటి గోపీనాథ్ అందించిన సేవలను గౌరవిస్తూ, ఆయన భార్యకు టికెట్ కేటాయించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలు, పార్టీ శ్రేణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. ఈ నిర్ణయం ద్వారా మాగంటి గోపీనాథ్ కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందనే బలమైన సంకేతాలను పంపినట్లయింది.

## ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్యంతో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం

- యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యం...
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి...



ప్రపంచ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు ఆ రంగంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా సంకల్పించిన ప్రభుత్వం అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్యంతో పెట్టుబడులను ఆహ్వానిస్తోంది. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం హైదరాబాద్ శిల్పారామం వేదికగా నిర్వహించే తెలంగాణ టూరిజం కాంక్లేవ్ - 2025లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నూతన ప్రాజెక్టులను ఆవిష్కరించనున్నారు. తెలంగాణ టూరిజం పాలసీని ఆవిష్కరించిన నేపథ్యంలో పలు సంస్థలు రాష్ట్రంలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలు కలిగిన హోటళ్లు, వెల్‌నెస్ సెంటర్లు, హాస్పిటాలిటీ ప్రాజెక్టుల ఏర్పాటుకు ముందుకొచ్చాయి. టూరిజం కాంక్లేవ్ లో పర్యాటక శాఖ చేపట్టనున్న పలు కార్యక్రమాలతో పాటు నూతన ప్రాజెక్టులను ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారు. ప్రధానంగా అనంతగిరి కొండల్లో జాయ్‌సన్ - మేఘా సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో అత్యాధునిక వెల్‌నెస్ సెంటర్, ద్రాక్ష నుంచి వైన్ తయారీ యూనిట్, అటవీ ప్రాంతంలో తాజ్ సఫారీ, మహీంద్రా కంపెనీ ఆధ్వర్యంలో వాటర్ ఫ్రంట్ రిసార్ట్స్, ఫైవ్ స్టార్ హోటల్స్, తెలంగాణలో టైర్ 2 నగరాల్లో జింజర్ హోటళ్లు, నాగార్జున సాగర్‌లో వెల్‌నెస్ రిట్రీట్ సెంటర్ ఏర్పాటు వంటి ప్రాజెక్టులను ప్రకటించబోతున్నారు. బుద్ధవనాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు తైవాన్‌కు చెందిన సుముఖంగా ఉంది. ముఖ్యమంత్రి సమక్షంలో ఈ సంస్థలు ఆయా ప్రాజెక్టులకు సంబంధించి ఒప్పందాలు చేసుకోనున్నాయి. ఫలితంగా రాష్ట్రానికి రూ. 15 వేల కోట్లు పెట్టుబడులు రావడంతో పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 50 వేల మందికి ఉపాధి లభించనుంది.


## తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం



- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కార్...

హైదరాబాద్ : తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారింగా ఉన్న శివధర్ రెడ్డి ప్రస్తుతం తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పని చేస్తున్నారు. అక్టోబర్ 1వ తేదీన తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. హైదరాబాద్‌లో జన్మించిన శివధర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ (పెద్దతుండ్ల) గ్రామానికి చెందినవాడు. ప్రైమరీ స్కూల్ నుంచి ఉన్నత విద్య వరకు హైదరాబాద్‌లో చదువుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ పూర్తి చేసి కొంతకాలం అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేసి తర్వాత సివిల్ సర్వీసెస్ క్లియర్ చేసి 1994లో ఇండియన్ పోలీస్ సర్వీస్‌లోకి ప్రవేశించారు. ఏఎస్పీగా విశాఖపట్నంలోని అనకాపల్లి, నర్సీపట్నం, చింతపల్లిలో పని చేశారు. గ్రేహౌండ్స్ స్క్వాడ్రన్ కమాండర్‌గా, బెల్లంపల్లి, ఆదిలాబాద్, నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు జిల్లాల ఎస్పీగా సేవలందించారు. జిల్లాల ఎస్పీగా, డీఐజీ ఎస్ఐబీగా మావోయిస్టుల అణిచివేతలో కీలక పాత్ర పోషించారు. 2014-2016 మధ్యన తెలంగాణ రాష్ట్రానికి మొదటి ఇంటలిజెన్స్ చీఫ్‌గా పని చేశారు. 2016 నయీం ఎన్‌కౌంటర్‌లో ఆపరేషన్‌ను ప్లాన్ చేశారు. ఐక్యరాజ్యసమితి శాంతిపరిరక్షక దళంలో భాగంగా యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ కొసావోలో కూడా శివధర్ రెడ్డి పని చేశారు. నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు ఎస్పీగా పని చేస్తున్న సమయంలో అనేక సెన్సేషనల్ కేసులను పర్యవేక్షించారు. 2007లో మక్కా మసీదులో బాంబు పేలుళ్లు, పోలీసు కాల్పులలో 14 మంది చనిపోయిన సంఘటన తర్వాత హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా శివధర్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అత్యంత ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన ఆ సమయంలో రాత్రి పగలు శ్రమించి, అన్ని వర్గాల ప్రజలలో ధైర్యం నింపి శాంతి భద్రతలను సమర్థవంతంగా కాపాడారు. విశాఖపట్నం పోలీస్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో రోడ్ భద్రత కోసం ఆరైవ్ అలైవ్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏసీబీ అడిషనల్ డైరెక్టర్‌గా, డైరెక్టర్‌గా పనిచేశారు. పర్సనల్ వింగ్‌లో ఐజి, అడిషనల్ డీజీగా సేవలందించారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇంటెలిజెన్స్ చీఫ్‌గా మళ్ళీ శివధర్ రెడ్డి నియామకం అయ్యారు. గ్యాలంట్రీ మెడల్, పోలీస్ మెడల్, ప్రెసిడెంట్ మెడల్, ఐక్యరాజ్యసమితి మెడల్ సహా అనేక అవార్డులను శివధర్ రెడ్డి అందుకున్నారు.

## చెర వీడి చెరువైన బతుకమ్మ కుంట



- జాతీయ స్థాయిలో బతుకమ్మకుంట వైభవం...
- ఈ నెల 26న సీఎం చేతులమీదుగా ప్రారంభం...
- బతుకమ్మ ఉత్సవాలకు సర్వం సన్నద్ధం...
- సర్వాంగ సుందరంగా మారిన బతుకమ్మ కుంట...

బతుకమ్మకుంట తన పేరును సార్థకం చేసుకుంది. కబ్జాల కోరల్లో చిక్కుకున్న చెరువు నేడు జీవం పోసుకుంది. ముళ్ల పొదలు.. పిచ్చి మొక్కలతో అటువైపు చూడాలంటేనే భయపడే విధంగా ఉన్న బతుకమ్మ కుంట.. నేడు జలకళతో చూడముచ్చటగా తయారయ్యింది. కబ్జాల చెరను విడిపించుకుని కనువిందు చేస్తోంది. ఆక్రమణల నుంచి బయట పడి ఆహ్లాదంగా మారింది. ఇలా జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. ఇదంతా హైడ్రా చొరవతోనే సాధ్యమైందని అక్కడి నివాసితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సర్వాంగ సుందరంగా మారిన చెరువును చూసి ఇది కలా.. నిజమా అని సంబర పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దృఢ సంకల్పానికి, హైడ్రా పని తీరుకు బతుకమ్మ కుంట నిదర్శనమంటున్నారు. ఈ నెల 26న బతుకమ్మ కుంట ప్రారంభోత్సవానికి వస్తున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డికి బతుకమ్మలతో ఘన స్వాగతం చెప్పేందుకు అక్కడి నివాసితులు సిద్ధమయ్యారు.

## నా అరెస్టుపై కాంగ్రెసోళ్లు రెండేండ్లుగా కలలు కంటూనే ఉన్నారు



హైదరాబాద్ : కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ధ్వజమెత్తారు. తన అరెస్టుపై కాంగ్రెసోళ్లు రెండేండ్లుగా కలలు కంటూనే ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. చూసి చూసి వాళ్ల కళ్లు కాయలు కాస్తున్నాయని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఎల్ అండ్ టీ సంస్థపై మీడియాతో మాట్లాడిన సందర్భంగా కేటీఆర్ అరెస్టుపై ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ఈ విధంగా బదులిచ్చారు. రేవంత్ రెడ్డి ఏం చేసినా దాని వెనుకాల ఓ స్కీమ్ ఉంటది.. దాని వెనుకాల ఓ స్కాం ఉంటుంది. ఇది పక్కా.. ఆయన పేరుకే ముఖ్యమంత్రి కానీ ఆయన దందా బ్లాక్ మెయిల్. ఇవాళ చెప్పింది చిన్న విషయం.. ఇంకో నాలుగైదు రోజుల్లో ఒక పెద్ద విషయం కూడా చెబుతాను. ఇంకో కార్పొరేట్ సంస్థను ఎట్ల బ్లాక్ మెయిల్ చేశాడో అది కూడా చెప్తాను. ఆధారాలతో సహా చెప్తాను అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెసోళ్ల రెండేండ్లుగా కలలు కంటూనే ఉన్నారు. వాళ్ల కళ్లు కాయలు కాస్తున్నాయి. మమ్మల్ని అరెస్టు చేసుకుంటారా.. ఏం చేసుకుంటారో చేస్కోండి.. నేను ఏ తప్పు చేయలేదు. ఎంత ధైర్యం ఉంటే.. నేను ఒక మంత్రిగా పదేండ్లు పని చేశాను.. లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధమని చెప్పాను. సీఎంను అడిగాను.. ఆయన స్పందించలేదు. ఏసీబీ కేసు ఇద్దరి మీద ఉంది.. మీ కెమెరాల ముందే లైడిటెక్టర్ టెస్ట్ తీసుకుంటా రండి అని చెప్పాను. కానీ మేం కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టం.. 4 వేల పెన్షన్.. తులం బంగారం, స్కూటీ ఇవన్నీ ఇచ్చేదాకా కాంగ్రెస్ ను వెంటాడుతూనే ఉంటాం.. నీవెన్ని డైవర్షన్ గేమ్‌లు ఆడినా మేం వదిలిపెట్టం కాంగ్రెస్ పార్టీని అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## గ్రామ స్వరాజ్య సమస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల శిక్షణ ప్రారంభం



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం మన వార్తా ప్రతినిధి సెప్టెంబర్ 27:** అల్లపల్లి మండలం ముత్తాపురం గ్రామపంచాయతీ రాయపాడు గ్రామంలో గ్రామ స్వరాజ్య సమస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల శిక్షణా కార్యక్రమం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నాయకుడు శ్రీ వుకే యేరయ్య, మాజీ ఎంపీపీ శ్రీ పెండకట్ల పాపారావు, సర్పంచ్ శ్రీ పుసం రాంబాబు హాజరై మహిళలకు ఉత్సాహాన్నిచ్చారు. గ్రామ స్వరాజ్య సమస్థ అధ్యక్షుడు డా. పప్పుల సుధాకర్ ప్రత్యక్షంగా హాజరుకాలేకపోయినా, ఆయన దూరదృష్టి, గ్రామీణ మహిళల సాధికారతపై ఉన్న విజన్ వల్లే ఈ శిక్షణా కార్యక్రమం ఆరంభమైందని నిర్వాహకులు తెలిపారు. ఆయన మార్గదర్శనం సంస్థకు ప్రేరణగా నిలుస్తుందని, గ్రామీణ మహిళల ఉపాధి అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ డీకొండ దుష్యంత్ కుమార్ మాట్లాడుతూ "గ్రామీణ మహిళలు ఆర్థికంగా బలపడాలంటే ఉపాధి ఆధారిత నైపుణ్యాలు అత్యవసరం. కుట్టు మిషన్ల శిక్షణ ద్వారా వారు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుని కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోగలరు. గ్రామ స్వరాజ్య సమస్థ తరఫున భవిష్యత్తులో మరిన్ని శిక్షణా కార్యక్రమాలు, వ్యవసాయాభివృద్ధి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు చేపడతాం" అని అన్నారు. అతిథులంతా మాట్లాడుతూ "కుట్టు మిషన్ల శిక్షణ మహిళలకు పెద్ద ఆస్తి. చిన్న స్థాయి నుంచే వారు వ్యాపార అవకాశాలు సృష్టించుకోవచ్చు. విధమైన శిక్షణలు గ్రామీణ సమాజానికి మార్గదర్శకాలు అవుతాయి" అని అభినందించారు. గ్రామ స్వరాజ్య సమస్థ ఎల్లప్పుడూ గ్రామీణ ప్రజల అభివృద్ధి, మహిళల సాధికారత, యువత ఉపాధి అవకాశాలు, వ్యవసాయరంగంలో సుస్థిరాభివృద్ధి దిశగా కృషి చేస్తూ ముందుకు సాగుతోంది. శిక్షణలో పాల్గొనే మహిళలకు కుట్టు మిషన్ల వినియోగంపై పూర్తి స్థాయి అవగాహన కల్పించి, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకునేలా మార్గనిర్దేశం చేయబడుతుంది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం, మన వార్త ప్రతినిధి సెప్టెంబర్ 27:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇవాళ ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యా అధికారి (DIEO) హెచ్. వెంకటేశ్వర్లు, స్టూడెంట్ కౌన్సిలర్ బండి వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపల్ కత్తి రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో మాట్లాడిన డీఐఈఓ హెచ్. వెంకటేశ్వర్లు విద్యార్థులు క్రమశిక్షణతో చదువులు కొనసాగించి, మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని కృషి చేస్తే భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవచ్చని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. స్టూడెంట్ కౌన్సిలర్ బండి వెంకటేశ్వర్లు విద్యార్థుల మానసిక ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, పాఠశాల కళాశాల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ కత్తి రమేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల చదువులపై మరింత శ్రద్ధ చూపాలని, ఉపాధ్యాయులతో నిరంతరంగా సంప్రదింపులు జరపాలని సూచించారు. తల్లిదండ్రుల సహకారంతోనే విద్యార్థులు ఉన్నత స్థానాలు సాధించగలరని ఆయన గుర్తు చేశారు. సమావేశంలో తల్లిదండ్రులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, విద్యార్థుల అభ్యాసానికి కావాల్సిన వసతులు, మార్గదర్శకత్వం కల్పిస్తున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మీ దిశ ఉమెన్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ రక్తదానం కార్యక్రమం



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం, మన వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 27:** భద్రాచలం మోహన్ రావు ప్రైవేట్ హాస్పిటల్‌లో కొమరం సమ్మయ్య అనే రోగికి రక్తదానం చేయడం జరిగింది. కార్యక్రమం మీ దిశ ఉమెన్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ వాసర్ల నాగమణి గారి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షురాలు రెంటపల్లి మాధవి గారి ఆధ్వర్యంలో జరిగింది. సందర్భంలో మల్లు స్వరూప, జిల్లా జాయింట్ సెక్రటరీ, తన స్నేహితుడు కృష్ణ సహకారంతో రక్తదానం చేశారు. ఫౌండేషన్ ప్రతినిధులు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొని రోగి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు



**-పోరాటయోధురాలి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం ఎమ్మెల్యే నాయిని...**

**హనుమకొండ సెప్టెంబర్ 26(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రభాగంలో నిలిచిన ధైర్యవంతురాలు చాకలి ఐలమ్మ అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మగారి పోరాటం నేటి యువతకు ఒక గొప్ప స్ఫూర్తి. ఆమె సామాన్య వర్గానికి చెందినప్పటికీ, సామాజిక అసమానతలకు, భూ దోపిడీకి, జమీందారీ శాసనానికి వ్యతిరేకంగా పోరాడారు. ఆమె ధైర్యం, పట్టుదల మనందరికీ ఆదర్శం కావాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, మేయర్, చాహత్ బాజ్ పాయ్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు సురేందర్, కుమార్ యాదవ్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఐలమ్మ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు...



**మల్యాల, సెప్టెంబర్ 26(మన వార్త ప్రతినిధి)** మల్యాల కేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బ్లాక్ చౌరస్తా వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీఐ నీలం రవి, నాయకులు మిట్టపల్లి సుదర్శన్, దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్, సంత ప్రకాశ్ రెడ్డి, రాంలింగారెడ్డి, రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నివాళులర్పించిన కలెక్టర్ సందీప్ కుమార్



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 26 ( మన వార్త ప్రతినిధి )** చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో చేపట్టగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, డీవైఎస్ఓ రాందాస్, ఆయా శాఖల అధికారులు, రజక సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తి దాయకం: అనిల్ కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 26 (వాన వార్త ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర సాయుధ పోరాటంలో భూమి కోసం చేసిన పోరాట ఉద్యమకారిణి, నేటి తరం యువతకు పోరాట పటిమకు దిక్సూచి చూపించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా హాఫీజీపేట్ లో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## స్వస్థనారు స్వసక్తి పరివార్ అభియాన్ శిబిరలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



**హనుమకొండ సెప్టెంబర్ 26(మనవార్త ప్రతినిధి):** స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ లో స్పెషలిస్ట్ వైద్య నిపుణుల చేత నిర్వహిస్తున్న వైద్య శిబిరములను మహిళలు వినియోగించుకోవాలి. హనుమకొండ డిఎంహెచ్వో ఏ. అప్పయ్య కోరారు. శుక్రవారం కొండపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరమును డాక్టర్ ఏ అప్పయ్య సందర్శించరు. శుక్రవారం ఉదయం గైనకాలజిస్ట్ ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించి అక్కడకు వచ్చినటువంటి మహిళలతో వారి యొక్క ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాలు, ఏఎన్ఎంలు తమ పరిధిలోని క్యాంపుల షెడ్యూల్ ప్రకారం మహిళలను ఈ వైద్య శిబిరములకు తీసుకురావాలని ఆయన ఆదేశించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి సంఖ్య తెలుసుకొని వారికి మందులు అందిస్తున్న తీరును పాలవ సేవలను పరిశీలించారు ప్రైవేట్ లో చికిత్స పొందుతున్నటువంటి వారిని ప్రభుత్వం వైపు మళ్ళించాలన్నారు. స్టోర్స్ ను ప్రసవ గది లేబర్ రూమ్ పరిశీలించిన డిఎంహెచ్ఓ కొండపర్తి పీఎస్సీలో సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్. ఎస్. లీనా, వైద్యాధికారి డాక్టర్ శ్యాంప్రసాద్, ఆయుష్ వైద్యాధికారి కోకియా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి హెచ్ఈఓ రవీందర్ సూపర్వైజర్ జ్యోతి సిబ్బంది పాల్గొన్నారు. వైద్యాధికారి డాక్టర్ మరియు స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ పాల్గొన్నారు

## పండుగ సందర్భంగా పారిశుధ్య సిబ్బందికి నగదు అందజేత..




**-గ్రామ మాజీ సర్పంచ్ గొడిశెల జితేందర్ గౌడ్..**

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 26 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ మాజీ సర్పంచ్ గొడిశెల జితేందర్ గౌడ్ బతుకమ్మ దసరా పండుగల సందర్భంగా శుక్రవారం గ్రామ పంచాయితి 7 మంది పారిశుధ్య సిబ్బందికి ఒక్కొక్కరికి రూ. 1,000 చొప్పున మొత్తం రూ. 7,000 సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది నిస్వార్థ సేవలు ప్రశంసనీయమని, వారి సేవలకు గుర్తింపుగా సహాయం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఎల్లప్పుడూ వారికి తోడ్పాటుగా ఉంటానని హామీ ఇచ్చారు. జితేందర్ గౌడ్ సహాయానికి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి...



**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నరసయ్య...**

**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 26 (మన వార్త ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రం మరియు పెద్ద లింగాపూర్ గ్రామాల్లో, శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించబడ్డాయి. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నరసయ్య ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ఆశయాలను నేటి యువత తెలుసుకోవాలి అని, ఆమె పోరాట స్ఫూర్తి ప్రతి తరం కి మార్గదర్శకంగా ఉండాలి అని అన్నారు. అలాగే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో ప్రచురించి, చాకలి ఐలమ్మ జయంతి మరియు వర్ధంతిని ప్రభుత్వం నిర్వహించాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పెద్ద లింగాపూర్ తాజా మాజీ సర్పంచ్ గొడిసెల జితేంద్ర గౌడ్, రజక సంఘం అధ్యక్షులు శనిగరం కొమురయ్య, నాయకులు సావణ, పెల్లి రాములు, సామ నరసింహ రెడ్డి, తడకపెల్లి రాములు, శనిగరం చంద్రయ్య, శ్రీనివాస్, వెంకటేష్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మైనంపల్లి...



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 26( మన వార్త ప్రతినిధి)** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నేడు ఐదో రోజు అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు, చిన్న శంకరంపేట మండలం కోరివిపల్లి గ్రామంలో దుర్గామాత ఆలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తన సొంత గ్రామంలోని దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, పూజా కార్యక్రమాలకు హాజరైన మైనంపల్లికి ఆలయ పూజారి శివప్రసాద్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, ఆలయ పూజారి కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు పాటు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, తదితరులను శాలువాలతో సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆయన అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, జంగారాయి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాన సత్యనారాయణ, నాయకులు యాదవరావు, రాజిరెడ్డి, పుల్లారావు, మోహన్ నాయక్, అశోక్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు

## గుండపునేని సతీష్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి



**భద్రాది కొత్తగూడెంజిల్లా సెప్టెంబర్ 26 (మన వార్త ప్రతినిధి)** సుప్రీమ్ ఆటో మొబైల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు మాట్లాడుతూ నలుగురికి సేవ చేస్తూనే ఆటో మొబైల్ రంగంలో దినదినాభివృద్ధి చెందుతున్న గుండపునేని సతీష్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. లక్ష్మిదేవిపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుప్రీమ్ ఆటో మొబైల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాగా సీతారాములు మాట్లాడుతు సేవా కార్యక్రమాల ద్వారా జిల్లా వాసులకు సుపరిచితుడైన గుండపునేని సతీష్ నలుగురి ఉపయోగ పడే విధంగా కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ పెట్టి పేద విద్యార్థులకు అండగా నిలబడ్డ విషయాన్ని గుర్తు చేశారు. ఇటీవల కార్ సర్వీస్ సెంటర్ ద్వారా ఆటోమొబైల్ రంగ వ్యాపారంలో అడుగుపెట్టి నేడు అందరికి అందుబాటులో ధరల్లో వాహన స్పేర్ పార్ట్స్ అందించాలనే సుప్రీమ్ ఆటో మొబైల్ షోరూమ్ నెలకొల్పడం అభినందనీయమని యువత సతీష్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కాలె యాదయ్య




**చేవెళ్ల: సెప్టెంబర్ 26 మన వార్త ప్రతినిధి.** చేవెళ్లలో ఎస్ఎం ఫిజియోథెరపీ అండ్ రీహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వాహకులు డాక్టర్ వై. రవీందర్ గౌడ్ ఏర్పాటు చేసిన ఎస్ఎం ఫిజియోథెరపీ అండ్ రీహాబిలిటేషన్ సెంటర్ ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో అత్యాధునిక టెక్నాలజీతో ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ ప్రారంభంభించడం అభినందనీయమని, పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఫిజియోథెరపీ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం నిర్వాహకులు డాక్టర్ వై. రవీందర్ గౌడ్ మాట్లాడుతూ... పక్షపాతం వల్ల మంచానికే పరిమితమైన వారికి ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ సేవలు అందిస్తామని, చిన్న పిల్లలను ఎలా చూసుకుంటారో అలాగే తమ సెంటర్ కు రోగులను చూసుకుంటామన్నారు. ఫిజియోథెరఫీ వల్ల వెన్నునొప్పి, మెడనొప్పి, మోకాలి నొప్పి, ఆర్థ్రైటిస్ వల్ల వచ్చే నొప్పి తగ్గుతుందన్నారు. ఎముకల శస్త్రచికిత్స తర్వాత కదలికలు రావడానికి ఫిజియోథెరపీ ఉపయోగపడుతుందన్నారు. అనంతరం సెంటర్ లోని ఏర్పాటు చేసిన పరికరాలు(మిషన్స్) ఏ విధంగా ఉపయోగపడుతాయో నిర్వాహకులు డాక్టర్ వై రవీందర్ గౌడ్ ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్న శ్రీకాంత్ రెడ్డి, చేవెళ్ల సొసైటీ డైరెక్టర్ ఫైండ్ల మధుసుధన్ రెడ్డి, మాజీ సర్పంచులు రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్త, తిప్పని రాంరెడ్డి, పడాల ప్రభాకర్, ఎన్ను జంగారెడ్డి, లక్ష్మణ్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు రవీందర్ గౌడ్, నాయకులు విగ్నేష్ గౌడ్, సాయి కిరణ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేత

**-ఆర్ఎంపీలు పీఎంపీలు...**

**మన వార్త, కోహెడ సెప్టెంబర్ 26** కరీంనగర్లో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ని మహాశక్తి అమ్మవారి ఆలయంలో కోహెడ మండల ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యుల సంఘం, రాంచంద్రపూర్-




వింజపల్లి గ్రామాల పలు కుల సంఘాల నాయకులతో కలిసివేల్లి కోహెడ మండలంలోని పలు సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు జాలిగం రమేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వేంకటేశం, మాజీ సర్పంచ్ మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి, బిజెపి నాయకులు నాగు అజయ్, బినావేని లక్ష్మణ్, బోలుమల్ల ఆంజనేయులు,ఆర్ఎంపిపి ఎంపి వైద్యుల మండల సంఘం అధ్యక్షులు బండ జగన్ యాదవ్, సభ్యులు పిల్లి ప్రభాకర్, చేర్యాల తిరుపతి, సుంచు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల రక్షణ సంరక్షణ కోసం కృషి చేయాలి సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి



**-అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి....**

**హానుమకొండ సెప్టెంబర్ 26(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లాలో ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) శుక్రవారం రోజున అదనపు కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి తనిఖీ చేశారు,అదనపు కలెక్టర్ తో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులతో కలిసి రెవిన్యూ కాలనీలోని ఒయాసిస్ ఓపెన్ షెల్టర్ ఫర్ బాయ్స్, హన్మకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రాలను తనిఖీ చేసారు,నిబంధనల మేరకు కనీస ప్రమాణాలు పాటించాలని, ముఖ్యంగా భవనాలకు సంబంధించిన సౌండ్నెస్,ఫిట్నెస్ సర్టిఫికెట్ లను సంబంధిత ఆధికారులు జారీ చేయుటకు ఇటీవలే సంబంధిత శాఖల అధికారులకు లేఖ రాశామని తెలిపారు,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,శానిటేషన్,వాటర్ ప్యూరిఫికేశన్ సంబంధిత విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు,ఈ సందర్భంగా తనిఖీ చేసిన కేంద్రాలలో డార్మెటరీ,వాష్ రూమ్స్, డైనింగ్ హాల్,పరిసరాలను పరిశీలించారు,రికార్డులను, పిల్లలకు అందిస్తున్న ఆరోగ్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు.లైసెన్స్ కలిగి నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొనే సంస్థలు తప్పకుండా కనీస ప్రమాణాలు పాటించాలని లేనిచో నిబంధనల మేరకు చర్యలుంటాయని అన్నారు.కార్యక్రమంలో బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ పరికి సుధాకర్,ఇన్చార్జి డిసిపిఓ ఎస్ ప్రవీణ్ కుమార్,ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక శాయంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం క్రిష్ణ కళ,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## ఇనిస్టిట్యూట్ ప్రారంభించిన బిఆర్ఎస్ మాజీ ఎంపి వినోద్ కుమార్ , మారబోయిన రవి యాదవ్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 26 (వాన వార్త ప్రతినిధి)** శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మాజిద్ బండలో జీ ఇన్సిటీట్యూట్ ఆఫ్ మీడియా ఆర్ట్స్ వారి ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ మాజీ ఎంపీ బి వినోద్ కుమార్ తో కలసి పాల్గొన్న బిఆర్ఎస్ యువ నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఈ సందర్భంగా ఇన్సిటీట్యూట్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్ రవి యాదవ్ తో కలసి రిబ్బన్ కట్ చేసి ఇన్సిటిట్యూట్ ను ప్రారంభించారు అనంతరం ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ మజీద్ బండలో రవియాదవ్ తో కలిసి ఇన్సిటిట్యూట్ ను ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందని నేటి యువతకు వారి గుణాత్మతకు అనుగుణంగా విద్యా సదుపాయాలు కల్పించడంలో జీ ఇన్సిటిట్యూట్ తోడ్పడుతుందని యువతకు విద్యా సదుపాయాలు కల్పించడం మనందరి బాధ్యతని మీడియా విద్యా రంగానికి ఈ ఇన్సిటిట్యూట్ ఒక మైలు రాయిలా నిలుస్తుందని అన్నారు అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు అందరూ పార్టీని వీడినా రవియాదవ్ మాత్రం పార్టీలోనే ఉంటూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ కార్యకర్తలను ప్రజలను ఉత్తేజ పరుస్తూ శేరిలింగంపల్లి ప్రజలపక్షాన పోరాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళుతూ బిఆర్ఎస్ పార్టీ పరంగా ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ తనకంటూ ఒక చెదరని ముద్ర వేసుకుంటూన్నాడని బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ప్రస్తుత ప్రభుత్వం లో అభినృద్ధి ఏం లేదని ప్రజలకు తెలియపరుస్తూ. మన భస్తి బాట లాంటి కార్యక్రమాలతో ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టి కి అధికారుల దృష్టికి తీసుకెళ్లటంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న యువ నాయకుడు రవియాదవ్ ని అభినందిస్తున్నానని అన్నారు అదేవిధంగా రాబోయే రోజుల్లో ఒక గొప్ప నాయకుడిని రవి యాదవ్ లో చూడబోతున్నామని ఈ సందర్భంగా మాజీ ఎంపీ బి వినోద్ కుమార్ అన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ




**-ఘనంగా 130 జయంతి వేడుకలు...**

**మన వార్త కోహెడ సెప్టెంబర్ 26** సిద్దిపేట్ జిల్లా కోహెడ మండలంలోని తీగలగుంటపల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ గారి130.వ. జయంతి సందర్భంగా బిజెపి కోహెడ మండలశాఖ నేతృత్వంలో పోచమ్మ చెరువు కట్టపై ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో భూస్వామ్య పెత్తందారులను ఎదురండి ఎదుర్కొని, భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి ప్రజలకు వినలేని సేవలు అందించారని, నేటితరం మహిళలు వీరనారి చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు జాలిగం రమేష్, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వేంకటేశం, మాజీ సర్పంచ్ మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి, బిజెపి నాయకులు పులగుర్ల రాజిరెడ్డి, కొమ్మిడి సంజీవరెడ్డి, కోతి రాజయ్య, జాలిగం రాకేష్, రాజు, దొంగల మహేందర్ రెడ్డి, శ్రావనపల్లి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన ఓటరు హక్కు కాపాడటమే యువజన కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం



**వేములవాడ సెప్టెంబర్ 26 ( మన వార్త ప్రతినిధి)** వేములవాడ టౌన్ అంబేద్కర్ నగర్ 163 బూత్ పరిధిలో లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆలోచనల ప్రేరణతో, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు, వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శీనన్న అడుగుజాడల్లో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, దొంగ ఓటు, నకిలీ ఓటు వంటి అక్రమాలను అరికట్టడానికి యువత ముందుండాలని పిలుపునిచ్చారు. నిజమైన ఓటరు హక్కు కాపాడటమే యువజన కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం అని వారు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అక్రమాలపై ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు. రాబోయే రోజుల్లో కూడా ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలో ఈ అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ యూత్ కాంగ్రెస్ నాయకులు అక్కి సునీల్, జిల్లా జనరల్ సెక్రటరీ నాగం మురళి, అర్బన్ కో- కోఆర్డినేటర్ కాసర్ల భాస్కర్, పెంట స్వరుణ్, షేక్ ఇర్ఫాన్, కుమ్మరి శేఖర్, నేదురి రాకేష్, మ్యాదరి జాన్, పెంట వంశీ, తాండ్ర విష్ణు, రాజశేఖర్, అఖిల్, శివ, హేమంత్, అంజి, కౌశిక్, బన్నీ, తదితరులు అంబేద్కర్ నగర్, అలాగే పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మా 130 వ జయంతి...



**చేవేళ్ల: సెప్టెంబర్ 26 మన వార్త ప్రతినిధి.** చేవెళ్ళ మున్సిపాలిటీ కేంద్రంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట చరిత్ర తెలంగాణ ప్రజలకు గర్వకారణం. భవిష్యత్ తరాలకు ఆమె ధైర్యసాహసాలు ప్రేరణనిస్తాయి,అన్యాయాలకు, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి, రైతుల భూముల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభగల క్రీడాకారునికి క్రికెట్ కిట్టుఅందజేసిన శ్రీదేవి టీచర్



**పెబ్బేరు. సెప్టెంబర్ 26 (మన వార్త ప్రతినిధి)** పెబ్బేరు మున్సిపాలిటీకిచెందిన క్రికెట్ క్రీడాకారుడు చరణ్ 2022లో శంకర్ క్రికెట్ అకాడమీ లో చేరి శిక్షణ తీసుకుంటూ అండర్ 19 విభాగంలో మహబూబ్ నగర్.వరంగల్ లక్నో,మేడ్చల్ హెచ్ సి ఎ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్లో ఇలా ఎన్నో టోర్నమెంట్లలో తన సత్తా చాటుతూ. ఆల్ రౌండర్ గాప్రతిభ కనబరుస్తూవారి యొక్క జట్టు విజయానికి కారకుడై నిలుస్తున్నాడు. ఈ అబ్బాయికి ఆర్థిక ఇబ్బందులు తోడవడంతో క్రికెట్ సామాగ్రిని కొనుక్కునే స్తోమత లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో. పెబ్బేరు పట్టణానికి చెందిన శ్రీదేవి టీచర్ ఈ అబ్బాయి యొక్క ప్రతిభను గుర్తించి..ఇతని ఆర్థిక ఇబ్బందిని తెలుసుకుని. మనమందరం అండగా ఉండాలని టీచర్ శ్రీదేవి చరణ్ కు15000/- రూపాయల గల క్రికెట్ కిట్టును అందించడం జరిగింది. ఈ సందర్భంగా శంకర్ క్రికెట్ అకాడమీ వారు టీచర్ శ్రీదేవి కి మరియు వారి తండ్రి బాలస్వామి కి సన్మానం చేసి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## నాగారంలో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు



**కీసర సెప్టెంబర్ 26 (మన వార్త ప్రతినిధి)** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీలో వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో జూపల్లి నరేష్ అధ్యక్షతన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ చైర్మన్ కౌట్ల చంద్ర రెడ్డి ,మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు తడిసిన సూర్య శేఖర్ రెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, వల్లాల శ్రీనివాస్, మామిడి జంగారెడ్డి,సురేందర్ రెడ్డి, కర్ర వెంకటేశ్వరరావు, వినయ్ రెడ్డి, రమేష్, జూలకంటి అశోక్ గుప్తా, వెంకట చారి,జలీల్,సతీష్,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ తెగువ చాటిచెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ, కాళ్ళ మొక్కుతా బాంచన్ అనే పదానికి విముక్తి కల్పించి స్త్రీ జాతి ఏ విషయంలో అయినా తక్కువ కాదని ప్రపంచానికి చాటిచెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మ జోహార్, చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మఆశయాలు సాధిద్దాం.

## జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశం...



**-పిల్లల భవిష్యత్తుకు తల్లిదండ్రుల ముఖ్య బాధ్యత అని ఎమ్మార్వో సూచన..**

**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 26 (మన వార్త ప్రతినిధి)** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజు అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మండల తహసీల్దార్ ఫరూక్ అహ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ,మన జీవితం మనది కాదు,పిల్లలది. వారి భవిష్యత్తు కోసం తల్లి తండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అలాగే టీచర్స్ వారికి మంచి విద్యాబోధనలు అందించి,భవిష్యత్తుకు సక్రమ మార్గనిర్దేశం చేయాలి. ప్రతి విద్యార్థి బోధనలను సద్వినియోగం చేసుకుని,మంచి ఫలితాలు సాధించాలని నేను కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవరాజు,ఉపాధ్యాయులు,పేరెంట్స్ కలిసి ఎమ్మార్వోకు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,పేరెంట్స్,రెవెన్యూ ఆర్ఐ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఐక్యతకు ప్రతీక బతకమ్మ పండగ



**మల్యాల, సెప్టెంబర్ 26(మన వార్త ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రతీక అయినా బతకమ్మ పండగను పురస్కరించుకొని మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి మౌనిక ఆధ్వర్యంలోని మహిళా సిబ్బంది శుక్రవారం బతుకమ్మ ఆడారు. సాంప్రదాయ దుస్తుల్లో తీరొక్క పువ్వుతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో సంబరాలు చేసుకున్నారు. బతుకమ్మ పండగ మహిళల ఐక్యతకు, ఆరోగ్యానికి, ప్రకృతి ప్రేమకు ప్రతీక అని, ఈ తరహా సాంస్కృతిక కార్యక్రమాలు ఉద్యోగుల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందిస్తాయని డా. మౌనిక పేర్కొన్నారు.

## అమ్మ దయతో అంతా బాగుండాలి



**-పల్లకి సేవలో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 26 (మన వార్త ప్రతినిధి)** పాల్వంచ భద్రాద్రి జిల్లా పాల్వంచ మండలంలోని జగన్నాధపురం పెద్దమ్మతల్లి గుడిలో దుర్గాదేవి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గాదేవి మహాలక్ష్మి అవతారంలో దర్శనం ఇచ్చారు. కుంకుమ పూజకు హాజరైన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావుతో కలిసి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పెద్దమ్మ తల్లి దయతో అంత బాగుండాలని అందరిపై ఆమె ఆశీస్సులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ కమిటీ సభ్యులు బాదర్ల జోషి, ఓబీసీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు జయప్రకాశ్, జిల్లా సెక్రటరీ వెంకట్ యాదవ్,అప్పారావు మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి గ్రామంలో పిడుగుపాటుతో రెండు ఆవులు మృతి



**-రైతు కుటుంబం విషాదంలో...**

**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 26 (మనవార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామంలో శుక్రవారం పిడుగుపాటుతో రెండు ఆవులు మృత్యువాతపడ్డాయి. గ్రామానికి చెందిన రైతు వల్లంపట్ల పరశు రాం తన ఆవులను మేతకు తీసుకెళ్ళగా,మేతమేస్తున్న సమయంలో పిడుగుపాటు పడటంతో ఆవులు ఒక్కసారిగా మృతి చెందాయి. ఈ సంఘటనతో రైతు పరశు రాములతో పాటుగా కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ కీలకం అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలి

**-పోటీ పరీక్షలకు సిద్ధమవ్వాలి కలెక్టర్ సందీప్ కుమార్...**

**-ఎల్లారెడ్డిపేట కళాశాలలో పీటీఎంకు హాజరైన కలెక్టర్...**

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ -26 (మన వార్త ప్రతినిధి )** ప్రతి విద్యార్థికి ఇంటర్మీడియట్ దశ చాలా కీలకమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ




జూనియర్ కళాశాలలో పేరెంట్ టీచర్ మీటింగ్ (పీటీఎం) శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రతి విద్యార్థి పదో తరగతి ముగిసిన తర్వాత ఇంటర్మీడియట్ దశ కీలకమని స్పష్టం చేశారు. ఇంటర్ నుంచే ప్రతి సబ్జెక్టు పరిధి పెరుగుతుందని వివరించారు. విద్యార్థులందరూ తాము ఎంచుకున్న గ్రూప్ లకు సంబంధించి అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని, అలాగే పోటీ పరీక్షలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. కళాశాల లోని లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేవలం డాక్టర్, ఇంజనీర్ కాకుండా లాయర్, ఆర్కిటెక్, టీచర్, బిజినెస్ మ్యాన్ ఇతర రంగాల్లో ఎన్నో అవకాశాలు ఉన్నాయని ప్రతి విద్యార్థి ఇంటర్ ఫస్ట్ ఇయర్ నుంచి తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉత్తమ భవిష్యత్తు కోసం శ్రద్ధగా చదువుకోవాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను ఇంట్లో చదివించాలని తెలిపారు. తల్లిదండ్రుల ప్రత్యక్ష భాగస్వామ్యంతో జూనియర్ కళాశాలలు మరింత బలపడి పూర్వవైభవం వస్తుందని తెలిపారు. కళాశాలలో గదులు ఇతర సమస్యలను తాను పరిష్కరి స్తానని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ప్రతిరోజు కళాశాలలో జరిగే పాఠ్యాంశాలను విద్యార్థులు శ్రద్ధగా విని రాసుకొని వాటిని నిరంతరం సాధన చేయాలని తెలిపారు. అధ్యాపకులు అందరూ ఎప్పటికప్పుడు ముగుస్తున్న పాఠ్యాంశాలకు సంబంధించి పరీక్షలు నిర్వహించాలని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అందరూ ఉత్తీర్ణత సాధించేలా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు కళాశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని కలెక్టర్ సూచించగా, కళాశాలలో శిథిలావస్థలో ఉన్న కొన్ని తరగతి గదులు, ప్రహరీ , విద్యార్థులకు ఆర్టీసీ బస్ స్టాప్ సౌకర్యం, తదితర సమస్యలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తరగతి గదుల్లో అవసరమైన డెస్క్ లను వెంటనే సమకూరుస్తామని, ఆన్ అకాడమీ కోసం అవసరమైన డిజిటల్ బోర్డులు త్వరలోనే వస్తాయని, శిథిలావస్థలో ఉన్న కొన్ని తరగతి గదులు, ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తామని, త్వరలోనే నిర్మాణం చేపడుతామని కలెక్టర్ తెలిపారు. కళాశాలలో మైదానం, ఆవరణను కలెక్టర్ పరిశీలించారు. గడ్డి, పిచ్చిమొక్కలు శుభ్రం చేయించాలని ఎంపీడీఓ సత్తయ్యను ఆదేశించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, తహసిల్దార్ సుజాత, జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 15 రోజులైనా కనికరించని ప్రభుత్వం భారీ వర్షం లో గొడుగు పట్టుకొని నిరసన తెలియజేస్తున్న వర్కర్స్




**-సెప్టెంబర్ 26 మన వార్తప్రతినిధి...**

జే.ఏ.సి. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న హాస్టల్ వర్కర్లకు శాపంగా మారిన జీవో నెంబర్ 64ను రద్దు చేయాలని పాత పద్ధతిలో వేతనాలు ఇవ్వాలని కలిసవేతన చట్టాన్ని అమలు చేయాలని గత 15 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దున్నపోతునిన వర్షం పడ్డట్టు విహరిస్తుందని ఇప్పటికైనా వెంటనే చర్చలకు పిలిచి సమస్యను పరిష్కారం చేసే దిశగా అడుగులు వేయాలని జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ అన్నారు. 15 రోజులుగా ఎక్కడికక్కడ హాస్టల్ లో ముందు నిరసన తెలియజేస్తూ ఉంటున్న సమస్య పరిష్కారం చేసే దిశగా ప్రభుత్వం ఆలోచించడం లేదని దసరా పండుగలు మా కుటుంబం అంతా పస్తుల్లో ఉండాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా చర్చలకు వేచి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర నాయకులు భరత్ రాజు. రంజా పద్మ. హాస్టల్ వర్కర్లు తదితరులు ఉన్నారు.

## ఆదిపరాశక్తి శ్రీ మహాలక్ష్మి అవతారంలో శ్రీ విద్యాధరి

**-భక్తులకు దివ్యదర్శన ం కల్పించిన అమ్మవారు...**

**గజ్వేల్ సెప్టెంబర్ 26 మన వార్త ప్రతినిధి**

ప్రసిద్ధ వర్గల్ శంభుగిరి కొండలపై వెలసిన శ్రీ విద్యాధరి అమ్మవారు ఆదిపరాశక్తి శ్రీ మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. శ్రీ విద్యా సరస్వతి క్షేత్ర శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారు జామున ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు అమ్మవారికి విశేషాభిషేకం, గణపతి పూజ, సుప్రభాతం, గిరి ప్రదక్షణ, అలంకారం, పంచ హారతులు, చతుషష్టా పచార పూజ, రాజోప పచార పూజలు, చండీ హెూమం తదితర ప్రత్యేక పూజలతో పాటు సకల ఆభరణాలు, కరెన్సీ నోట్ల మాలలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ సిద్ధాంతి చంద్రశేఖర శర్మ మాట్లాడుతూ మహిషాసుర సంహారంతో అమ్మవారు పూజలందుకోగా, శక్తి స్వరూపిణి శ్రీ మహాలక్ష్మి చల్లని చూపులు మనందరిపై ఉంటాయని అన్నారు. అలాగే నవరాత్ర పర్వదినాలలో దర్శిస్తే ఆ కుటుంబం సకల సంపదలతో తులతూగుతుందని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి ప్రత్యేక పూజలు శరన్నవరాత్ర మహెూత్సవాల్లో భాగంగా వర్గల్ క్షేత్రంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య గుప్త తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ వేద పండితులు శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ధనలక్ష్మీ అవతారంలో వాసవి మాత దర్శనం...



**-రూ. 1,11,11,1111లతో విశేష అలంకరణ...**

**పెబ్బేరు. సెప్టెంబర్26 (మన వార్త ప్రతినిధి)**

పెబ్బేరు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అయిదో రోజైన శుక్రవారం శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు రూ. 1,11,11,1111(అక్షరాల కోటి పదకొండు లక్షల పదకొండు వేల పదకొండు వందల పదకొండు రూపాయలు)లతో ధనలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విశేష అలంకరణలో అమ్మవారు దేదివ్యమానంగా వెలుగొందుతూ భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం అందులోనూ ధనలక్ష్మీ అవతారం. ప్రత్యేక అలంకరణ ఉండటంతో ఆలయానికి భక్తుల తాకిడి సైతం అధకంగానే ఉంది. ఆలయ అర్చకులు దంపతులతో ప్రత్యేక పూజలు చేయించారు. పట్టణంలోని ఆర్యవైశ్య మహిళలు, చిన్నారులు ఉత్సవమూర్తి వద్ద కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు చేశారు. మహా మంగళహారతి నీరాజనంతో ఆలయ అర్చకులు అమ్మవారిని భక్తి ప్రపత్తులతో కొలిచారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ చేశారు.

## తుది దశ పనులు పూర్తి చేయాలి తరగతి గదులను వినియోగంలోకి తీసుకురావాలి కలెక్టర్ సందీప్ కుమార్




**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ - 26 ( మన వార్త ప్రతినిధి)** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తుది దశ పనులను పూర్తి చేయాలని, తరగతి గదులను వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంకా మిగిలి ఉన్న వైరింగ్, పెయింటింగ్, ఇతర పనులను ఈ సెలవులు ముగిసేలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మంజూరు చేసిన బోర్ ను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ,రాంపూర్ గ్రామాలలో కొలువు దీరిన దుర్గమ్మ, ఘనంగా నవరాత్రి ఉత్సవాలు...

**నిజాంపేట సెప్టెంబర్ 26( మన వార్త ప్రతినిధి )** నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో శ్రీ దుర్గా మాత



కమిటీ 14 వ వార్షికోత్సవంలో భాగంగా గురువారం దుర్గమ్మ వారు కాత్యాయనీ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. కమిటీ సభ్యులు దుర్గామాతకు 75 రకాల తీపి పదార్థాలు నైవేద్యంగా నమర్పించారు. రాంపూర్ గ్రామంలో శ్రీ దుర్గా యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కుష్మాండ దేవి రూపంలో దర్శనం ఇవ్వగా అమ్మవారికి 108 రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. ఈసారి దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నందిగామలో 14 మంది మొట్ట మొదటిసారిగా దుర్గామాత మాలాధారణ భక్తులు మాల ధరించి దుర్గాదేవికి పాత్రలయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ, శ్రీ దుర్గా యూత్ అసోసియేషన్ సభ్యులు, స్వాములు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముట్రజ్ పల్లి లో ఘనంగా చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ



**గజ్వేల్ సెప్టెంబర్ 26 మన వార్త ప్రతినిధి** తెలంగాణ వీర వనిత , వీర నారి చాకలి చిట్యాల ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ముట్రాజ్ పల్లి చౌరస్తాలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు ఎల్లేష్, శ్రీధర్, ప్రశాంత్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ఉద్యమంలో ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా వారి ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు. తెలంగాణ మహిళా శక్తికి బహుజన ధీరత్వానికి చిట్యాల ఐలమ్మ ప్రతీకగా నిలిచారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో వారి పోరాటా స్ఫూర్తి ఎందరో తెలంగాణ ఉద్యమకారులకు స్ఫూర్తిదాయకమన్నారు, ప్రజా వ్యతిరేక పాలనపై దిక్కరాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటన తత్వం ఎల్లవేళల ఎందరో నాయకులకు ఉద్యమకారులకు ఆదర్శమని తెలిపారు. మన తెలంగాణ వీర వనిత చాకలి చిట్యాల ఐలమ్మ అన్నారు, భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాటా స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక మన చాకలి చిట్యాల ఐలమ్మ అని అన్నారు, పోరాటంలో చాకలి చిట్యాల ఐలమ్మ చూపిన తెగువ ప్రదర్శించిన ధైర్య సాహసాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,రజక సంఘం నేతలు, ముట్రాజ్ పల్లి రజక సంఘం అధ్యక్షుడు మెతుకు మహేష్, ప్రధాన కార్యదర్శి మెతుకు మహేందర్, ఉపాధ్యక్షుడు మహేందర్ ,రాజయ్య,యాదయ్య,బాలయ్య,చంద్రయ్య,బూడయ్య,మహిళలు,యువకులు,చిన్నారులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## గ్రూప్ -1 ఉద్యోగం సాధించిన దుర్గం శ్రీరాం కుమార్

**-ఫారెస్ట్ రేంజ్ అఫిసర్ పనిచేస్తూ ఆసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ గా ఉద్యోగం...**
**-గ్రూప్ -1 స్థాయి ఉద్యోగం పొందడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు...**

**ములుగు సెప్టెంబర్ 26 మనవార్త** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ సింగరేణి కార్మికుడు దుర్గం దుర్గయ్య లక్ష్మి దంపతుల కుమారుడు దుర్గం శ్రీరాం



కుమార్ ఇటీవల హైకోర్టు డివిజన్ బెంచ్ అనుమతి ఇవ్వడంతో ప్రకటించిన టీజీపీఎస్సీ ఫలితాల్లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిటెండెంట్ పోస్ట్ కి సెలెక్ట్ కావడం జరిగింది. శ్రీరాం కుమార్ జైపూర్ మండలం ఇందారం లోని శ్రీనివాస హై స్కూల్లో 7వ తరగతి వరకు చదవగా తరువాత 10 వ తరగతి వరంగల్ ఏకశిల హై స్కూల్ లో 577 మార్కులు సాధించాడు. తారువాత బాసర ట్రిపుల్ ఐటిలో ఈసీఈ చదివాడు. ఆ తరువాత సాఫ్ట్ వేర్ వైపు వెళ్ళకుండా ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రిపేర్ అవుతూ 2014 లో ఎస్బీఐ బ్యాంకు లో క్లర్క్ ఉద్యోగం చేశాడు. తారువాత సింగరేణి లో క్లర్క్ ఉద్యోగం సాధించాడు. 2019 లో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా ఉద్యోగం సంపాదించాడు. ప్రస్తుతం ములుగు జిల్లా తాడ్వాయి డివిజన్ పరిధిలో లింగాల రేంజ్ ఆఫీసర్ గా పని చేస్తూ కలెక్టర్ కావాలి అనే లక్ష్యంతో సివిల్స్ ప్రిపేర్ అవుతూ ఇటీవల జరిగిన గ్రూప్ -1 పరీక్షలో మంచి మార్కులు సాధించి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిటెండెంట్ ఉద్యోగంకి ఎంపిక అయ్యాడు. రేపు రేవంత్ రెడ్డి చేతుల మీదగా అప్పోయింట్ మెంట్ లెటర్ తీసుకోబోతున్నాడు. గ్రూప్ -1 ఉద్యోగం పొందడం పట్ల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బుడిగే జహంగీర్ గౌడ్



**గజ్వేల్ సెప్టెంబర్ 26 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండలం గురువన్న పేట గ్రామానికి చెందిన కోత్వాల నరసయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జహంగీర్ తక్షణ సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు అడ్డు తగిలితే భౌతిక దాడులు తప్పవు...



**-బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్...**
**పెబ్బేరు. సెప్టెంబర్26( మన వార్త ప్రతినిధి)**
స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం జీవో తీసుకొచ్చిన నేపథ్యంలో బీసీ వ్యతిరేకులు అడ్డు తగిలితే భౌతిక దాడులు తప్పవని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీసీ తమాషా ప్రకారం రిజర్వేషన్లు అనుభవిస్తున్నప్పుడు బీసీలకు మాత్రమే అవి అందని ద్రాక్షగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ కు కొందరు వ్యతిరేకులు హైకోర్టుకు వెళ్లడం సిగ్గుచేటని,ఇది తమ హక్కు అని,నోటికాడ ముద్ద లాక్కునే ప్రయత్నం చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు

## నేటి తరానికి చాకలి ఐలమ్మ జీవితం మార్గదర్శకం...

**-భారతదేశ అభివృద్ధికి అపూర్వమైన సేవలు అందించిన నాయకుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి...**

**పెబ్బేరు. సెప్టెంబర్26 (మన వార్త ప్రతినిధి)** నేటి తరానికి చాకలి ఐలమ్మ జీవితం ఒక



మార్గదర్శకమని, అలాగే దేశ ఆర్థిక వ్యవస్థను కొత్త పుంతలు తొక్కించిన నాయకుడు భారతదేశ అభివృద్ధికి అపూర్వమైన సేవలు అందించిన నాయకులు మన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా ఐలమ్మ, మన్మోహన్ సింగ్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,జిల్లా పార్టీ కాంగ్రెస్ నాయకులు,మాజీ కౌన్సిలర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం లబ్ధిదారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ -26 ( మన వార్త ప్రతినిధి )**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు నాలుగు విడతల్లో ఆర్థిక సహాయం లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో పడుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన కోనేటి రాజవ్వ, శ్రీరామోజు భాగ్యలక్ష్మి, సిరిసిల్ల మంజుల, గోషిక తార, దోమల లత, రాచర్ల గుండారం గ్రామంలో బోయిని మణెవ్వ, గరిగే శ్రీలత, సిద్దాల అఖిలకు చెందిన ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ దశకు చేరుకోగా, కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. "మీ బ్యాంక్ ఖాతాల్లో ఎన్ని డబ్బులు జమ అయ్యాయి అని" వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. అర్హులైన వారందరూ త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. సీసీ రోడ్డు వేయాలి. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గుండారం - రాచర్ల తిమ్మాపూర్ దారిలో రహదారి కొంతమేరకు తాత్కాలికంగా దెబ్బతినడంతో సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఎంపీడీఓ సత్తయ్యను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, హౌసింగ్ పీడీ శంకర్, తహసీల్దార్ సుజాత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంతో ఉండండి - జిల్లా కలెక్టర్





**గజ్వేల్ సెప్టెంబర్ 26 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను శుక్రవారం జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మితంగా తనిఖీ చేయడం జరిగింది. ఓ.పి సేవలు ఏ విధంగా జరుగుతున్నాయని సిబ్బంది యొక్క హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేయడం జరిగింది. హాస్పిటల్ కి వచ్చిన జ్వరపీడితులను ఉద్దేశించి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తతో ఉండాలని జ్వరం ను నిర్లక్ష్యం చేయవద్దని అది ప్రాణానికి ముప్పు వాటిలో అవుతుందని ఈమధ్య డెంగ్యూ, విష జ్వరాలు ప్రబులుతున్నాయని ప్రజలందరూ అప్రమత్తతో ఉండి దగ్గరలో ఉన్న హాస్పిటల్ లో చూపించుకోవాలని సూచించారు. సిబ్బంది సమయ పాలన పాటించాలనీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనీ లేనిచో కఠిన చర్యలు తీసుకొని పడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ బల్వీర్ సింగ్. సిహెచ్ఓ కాసిం ఎంపీహెచ్వో సురేందర్ శ్రీలత ఫార్మసి ఆఫీసర్ మమత మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా 37 వ దేవిశరన్నవరాత్రిఉత్సవాలు : జూలూరి రమేష్ బాబు



**కల్వకుర్తి. సెప్టెంబర్ 26 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో కన్నుల పండుగగా 37 వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ 5 రోజు ధనలక్ష్మి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారని. ఉదయం సుప్రభాత సేవ, అభిషేకాలు, దంపతలచే సామూహిక కుంకుమార్చన,వేద పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, సాంస్కృతిక కార్యక్రమలు, సుధాకర్ రావు ధ్యానం వల్ల ఉపయోగం గురించి అవగాహన కల్పించారు. డిప్యూటీ తహశీల్దార్ రాఘవేంద్రర్ రెడ్డి ధనలక్ష్మి అమ్మవారిని దర్శించుకునిప్రత్యేకపూజలునిర్వహించారు, ఆనంతరం దేవాలయం చైర్మన్, ఉత్సవ కమిటీ అయినను శాలువా కప్పిఘనంగాసన్మానించారు. ఆనతరం నైవేద్యం సమర్పించడం పెద్ద మంగళహారతి ఆనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి లు తెలిపారు. ఆదే విధంగా సాయంత్రం 6 గంటలకు సత్య సాయి సేవా బృందం చే రుద్రాభిషేకం కార్యక్రమం ఉంటుంది అని,కోలాటాలు, దాండియా మంగళ హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాదాలు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు అన్నారు, ఈ కార్యక్రమం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి లు గుండ్ల రేవంత్,డి నితిన్, కోశాధికారి గిరిబాబు,సంబ తరుణ్, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు ఆర్యవైశ్య అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు మహిలలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృప ఆశీస్సులు పొందారు.

## అమ్మ వారి చల్లని చూపు ప్రజలందరిపైఉండాలి.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి



**కల్వకుర్తి. సెప్టెంబర్ 26 మన వార్తా ప్రతినిధి**
తలకొండపల్లి లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగాజరుగుతున్నాయని, అమ్మ వారి చల్లని చూపు కల్వకుర్తి నియోజకవర్గ ప్రజాలందరిపై ఉండాలని అన్నారు. గ్రామదేవతలను పూజించడం, ఆరాధించడం మన హిందూ సంస్కృతి ఆనవాయితీని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు తమ ఇష్ట దైవాన్ని ఆరాధించాలని, నేటి తరం యువత హిందూ సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ ధర్మాన్ని కాపాడుకోవాలని ఆకాంక్షించారు. తదానంతరం అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ అంజయ్య గుప్తా కాంగ్రెస్ పార్టీ నాయకులు రేణు రెడ్డి యాదయ్య చెన్నకేశవులు పుట్ట పాండు మీసేవ మల్లేష్ నర్సింహారెడ్డి రాజేందర్ నాయక్ శివకుమార్ గౌడ్ బొల్లా యాదిగిరి శేఖర్. ప్రవీణ్ రెడ్డి. పవన్. తదితరులు పాల్గొన్నారు.

## భవాని ఆర్యవైశ్య వాడకట్టు సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ



**వేములవాడ సెప్టెంబర్ 26 ( మన వార్త ప్రతినిధి)**
వేములవాడ భవాని ఆర్యవైశ్య వాడకట్టు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర ఆర్యవైశ్య నిత్యన్న సత్రం లోని వాసవి మాత అమ్మవారికి పట్టు వస్త్రాలు పూలు గాజులు సమర్పించడం జరిగింది. భవాని ఆర్యవైశ్య వాడకట్టు సంఘం అధ్యక్షులు మాడిశెట్టి మహేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్య పట్టణ ప్రజల అందరికీ బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవాని ఆర్యవైశ్య వాడకట్టు సంఘం ప్రధాన కార్యదర్శి దెబ్బేటి శ్రీనివాస్, మరియు కోశాధికారి కమటాల శ్రీనివాస్, మరియు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బుస దశరథం, వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు, ప్రధాన కార్యదర్శి కటకం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అశోక్, వెంకన్న, దొంతుల శ్రీనివాస్, కొమరవెల్లి సంతోష్, మాడిశెట్టి కృపాల్, విజయ్, రామిని భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు...



**చేగుంట సెప్టెంబర్ 26( మన వార్త ప్రతినిధి)**
చేగుంట మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా తాహశీల్దార్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోస, భూస్వామ్య హక్కుల కోసం మహిళా శక్తిని ఏకం చేసి కొడవలిని ఆయుధంగా చేసుకొని రాక్షస రజాకారుల భూస్వాములను ధైర్యంగా ఎదుర్కొన్న వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీకాంత్ తో పాటు ఆర్ఐ జయ భారత్ రెడ్డి, కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు...




**కోదాడ సెప్టెంబర్ 26(మన వార్త ప్రతినిధి)**
సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అధ్వర్యంలో కోదాడ డివిజన్ షీ టీమ్స్ పటిష్టంగా పనిచేస్తుందని కోదాడ డివిజన్ షీ టీమ్స్ ఎస్సై మల్లేష్ అన్నారు.కోదాడ పట్టణంలో రద్దీగా ఉన్న ప్రాంతాలు, కళాశాలలు, నిర్మానుష ప్రాంతాలలో షీ టీమ్స్ బృందాలు నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నాయని తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం కోదాడ పట్టణంలో రద్దీగా ఉన్న ప్రాంతాలు మరియు ఖమ్మం రోడ్డులో నిగా ఉంచి అనవసరంగా రోడ్ల వెంట తిరుగుతున్న యువకులకు సత్ప్రవర్తన పట్ల, బాధ్యత పట్ల, ఉన్నత చదువుల పట్ల అవగాహన కల్పించడం జరిగినది. కోదాడ పట్టణంలో ముగ్గురు యువకులను షీ టీమ్స్ బృందం అదుపులోకి తీసుకొని వారిని షీ టీమ్స్ కార్యాలయం నందు హెచ్చరించడం జరిగినది. ఎవరైనా ఆకతాయి పనులకు పాల్పడుతూ మహిళల,బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారిని ఇబ్బందులకు గురిచేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మల్లేష్ హెచ్చరించారు.తల్లిదండ్రులు పిల్లల నడవడిక పట్ల శ్రద్ధ వహించాలని ఆవరగా తిరిగితే అలాంటి వారిని మందలించి మంచి మార్గంలో నడిచేలా చూడాలని తల్లిదండ్రులను ఈ సందర్భంగా ఎస్సై మల్లేష్ కోరారు.

## వైభవంగా అమ్మవారి తెప్పోత్సవం...



**మల్యాల, సెప్టెంబర్ 26(మన వార్త ప్రతినిధి)**
మల్యాల నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మవారి తెప్పోత్సవం కన్నుల పండవగా జరిగింది. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్కందమాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం మండపం నుంచి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా స్థానిక చెరువు వద్దకు తీసుకెళ్లి, ప్రత్యేకంగా అలంకరించిన తెప్పపై దేవిని అధీష్టింపజేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ చెరువులో ఊరేగించారు. ఈ వేడుకలను పెద్ద ఎత్తున భక్తులు చెరువు ఒడ్డు నుంచి తిలకించి ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు ఒడ్నాల నారాయణ, జనగాం వెంకటేశం, బేతి రవి, కటకం మహేష్ తదితరులు ఉన్నారు.

## ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చెయ్యాలని రితిన్స్ అకాడమీ డిమాండ్




**జహీరాబాద్, సెప్టెంబర్ 26 (మన వార్త):** నిరుద్యోగుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చెయ్యాలని రిథిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. సంగారెడ్డి జిల్ల జహీరాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న రిథిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్, స్టడీ హాల్ లో పోలీస్, డీఎస్సీ, గ్రూప్స్, తదితర ఉద్యోగాల కొరకు చదువుతూ, నోటిఫికేషన్లు ఎప్పుడెప్పుడు అంటూ ఎదురు చూస్తూ నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ డైరక్టర్, మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ లు విచారం వ్యక్తం చేశారు. స్టడీ సెంటర్ నుండి డాక్టర్ అంబేద్కర్ విగ్రహం నిరసన ర్యాలీ నిర్వహించి వెంటనే ఆయా శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చెయ్యాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల మేని ఫెస్టోలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను విస్మరించడం తో పాటు , తదనంతర కాలంలో జాబ్ క్యాలెండర్ ను రీ షెడ్యులు చేసి, నోటిఫికేషన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న తరుణంలో, నిరుద్యోగ యువత తీవ్ర నిరాశకు గురవుతున్నారని రిథిన్స్ అకాడమీ డైరెక్టర్, మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ అన్నారు. జాబ్ క్యాలెండర్ రీ షెడ్యూల్, నోటిఫికేషన్ల విడుదల చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## విజయవంతంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పేరెంట్స్ డే కార్యక్రమం



**శ్రీరంగాపురం సెప్టెంబర్ 26 : (మన వార్త ప్రతినిధి)**
శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ మోజస్ ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు వసతుల గురించి తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. అదేవిధంగా ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్యపుస్తకాలు ఇవ్వడం గురించి,మానసిక ఆరోగ్య హెల్ప్ లైన్ కార్యక్రమం గురించి,సైన్స్ విద్యార్థులకు వివిధ రకాల ప్రత్యేక తరగతులు నిర్వహించడం గురించి,ప్రభుత్వ కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి గురించి తల్లిదండ్రులకు వారు వివరించడం జరిగింది. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అధ్యాపక బృందం సొంత ఖర్చులతో మధ్యాహ్న కర్రీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి,విద్యార్థులకు భోజన సదుపాయం చేయడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల నుంచి కూడా సలహాలు,సూచనలు తీసుకొని కళాశాలను మరింత అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థులు మరియు విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పేరెంట్స్ డే కార్యక్రమం






**శ్రీరంగాపురం సెప్టెంబర్ 26 : (మన వార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ మోజస్ ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు వసతుల గురించి తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. అదేవిధంగా ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్యపుస్తకాలు ఇవ్వడం గురించి,మానసిక ఆరోగ్య హెల్ప్ లైన్ కార్యక్రమం గురించి,సైన్స్ విద్యార్థులకు వివిధ రకాల ప్రత్యేక తరగతులు నిర్వహించడం గురించి,ప్రభుత్వ కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి గురించి తల్లిదండ్రులకు వారు వివరించడం జరిగింది. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అధ్యాపక బృందం సొంత ఖర్చులతో మధ్యాహ్న కర్రీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి,విద్యార్థులకు భోజన సదుపాయం చేయడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల నుంచి కూడా సలహాలు,సూచనలు తీసుకొని కళాశాలను మరింత అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థులు మరియు విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరద కార్మికుల నిరాహార దీక్ష...



**ములుగు సెప్టెంబర్ 26 మనవార్త**
ములుగు జిల్లాలోనీ మిషన్ భగీరథ కార్మికులు గత నాలుగు నెలల నుండి జీతాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్న సందర్భంగా శుక్రవారం రోజున ఏటూరునాగారం అంబేద్కర్ విగ్రహ ముందు నాలుగు మండలాల మిషన్ భగీరథ కార్మికులు నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. ధర్నాలు చేస్తే గాని జీతాలు పడకపోవడం చాలా బాధాకరమని వారు మాట్లాడారు. అలాగే ప్రతి కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని ప్రతి కార్మికుడికి ప్రభుత్వ ఉన్నతాధికారి తోటి ఐడి కార్డులను వెంటనే ఇప్పించాలని,ప్రతి కార్మికుడికి పిఎఫ్,ఈఎస్ఐ వెంటనే అమలు చేయాలని నిరాహార దీక్ష చేపడం జరిగింది.

## నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో కుంకుమ పూజలు



**కొండగట్టు సెప్టెంబర్ 26 మన వార్త ప్రతినిధి**
కొండగట్టులో నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రోజు కుంకుమ పూజలు ఘనంగా జరిగాయి. మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అమ్మవారికి కుంకుమ పూజను నవరాత్రి సందర్భంగా చేయడం మరింత విశేషమని భక్తులు పేర్కొన్నారు. కుంకుమ పూజల కార్యక్రమం వల్ల భక్తి భావన బలపడడమే కాకుండా స్నేహభావం ఐక్యత పెరుగుతుందని మహిళలు వివరించారు.

## పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి...




**-జిల్లా పశువర్ధక శాఖ అధికారి వెంకటయ్య...**
**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 26( మన వార్త ప్రతినిధి)**
చిన్న శంకరం పేట మండలం గవలపల్లి, అగ్రహారం, గ్రామాలలో ఎస్ఎం సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెచ్డిఎఫ్సి బ్యాంక్ పరివర్తన వారి సహకారంతో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు, గబలపల్లి అగ్రహారం గ్రామాల చిన్న రైతులు తమ పశువులను శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు, మండల పశు వైద్యాధికారి గీతా మాలిక పశువులకు గొర్రెలకు మేకలకు వైద్య పరీక్షలు నిర్వహించారు, ఈ శిబిరంలో 54 పశువులకు చికిత్స అందించారు, గ్రామంలో పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు, శిబిరానికి తీసుకువచ్చిన పశువులకు మందులు అందించి గొర్రెలు, మేకలు, బర్రెల, ఫారాలలో కూడా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటయ్య, మండల వైద్యాధికారి గీతా మాలిక తో పాటు ఎస్ఎం సేహగల్ ఫౌండేషన్ మెదక్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌతమ్, రాఘవేందర్ కావ్య చాంద్ భాషా విజయతో పాటు గోపాలమిత్ర రాఘవేందర్ కావ్య చాంద్ భాషా విజయతో పాటు గోపాలమిత్రలు తదితరులు పాల్గొన్నారు,

## పండగ నేపథ్యం లో అప్రమత్తత అవసరం గజ్వేల్ సీఐ రవి కుమార్



**గజ్వేల్ సెప్టెంబర్ 26 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ బతుకమ్మ, దసరా పండగ సెలవులతో అనేక కుటుంబాలు సొంతూరి బాట పడుతుంటాయి. ఇలాంటి తరుణంలో ఇళ్లలో చోరీలు జరిగే అవకాశం ఉంటుంది. అందువల్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచి స్తున్నారు. ఇప్పటికే పాఠశాలలకు పండగ సెలవులు మొదలయ్యాయి. ఈ నెల 28 నుంచి కళాశాలలకు కూడా సెలవులు వస్తుండడంతో ఆయా కుటుంబాలు సొంతూర్లకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. మళ్లీ అక్టోబరు 3 తర్వాతనే ఆయా కుటుంబాలు తిరిగి రానున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తాళం వేసి ఉండే ఇళ్లలో చోరీలు జరిగే అవకాశం ఉంది. దీంతో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు గజ్వేల్ సీఐ రవి కుమార్ తెలిపారు. ప్రజలు ఊరికి వెళ్తున్న ప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి. తద్వారా ప్రాంతంలో గస్తీ పెంచుతాం. బంగారు నగలు, నగదును ఇంట్లో పెట్టి వెళ్లొద్దు. వాటిని బ్యాంకు లాకర్లో, నమ్మకం ఉన్నవారి వద్ద ఉంచండి. వీలైతే వెంట తీసుకెళ్లండి. ఇంటి ప్రధాన ద్వారం తాళం కనిపించ కుండా డోర్ కటన్ ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి ఇంటికి సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్, సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సీసీ కెమెరాలు అమర్చుకోవాలి. అల్మారా, బీరువా తాళాలను పాదరక్షల స్టాండ్, పరుపులు, దిండ్లకింద కాకుండా రహస్య ప్రదేశంలో ఉంచండి. ఊరెళ్లి తిరిగొచ్చే వరకు రోజు ఇరుగు, పొరుగు వారిని అడిగి ఇంటి వివరాలు తెలుసు కోవాలి. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.

## జమ్మికుంటలో కోర్టు ఏర్పాటు చేయాలి...



**జమ్మికుంట, సెప్టెంబర్ 26( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట లో కోర్టు ఏర్పాటు చేయాలని న్యాయవాదులు మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక మండలాలను కలుపుకొని జమ్మికుంటలో ప్రథమ శ్రేణి జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు మరియు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలకు చెందిన న్యాయవాదులు ఇన్చార్జి ప్రణవ్ తో కలిసి హైదారాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. మంత్రి స్పందిస్తూ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జమ్మికుంటలో కోర్టు ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేస్తానని న్యాయవాదుల కు హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వంగళ పవన్ కుమార్, ఏబూసి లింగారెడ్డి,నక్క సత్యనారాయణ,మొలుగూరి సదయ్య,హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నూతల శ్రీనివాస్,రవిగాంటి మధుబాబు,పిట్టల రాజేష్ అబ్బరవేణి రాజ కుమార్, యంగళ లింగ మూర్తి,వంశీకృష్ణ గూడెపు,గుండ వరప్రసాద్, , మారపల్లి శ్రీధర్,దూడపాక శ్రీనివాస్,గోపరాజు రాకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎస్పి

**నార్సింగి సెప్టెంబర్ 26( మన వార్త ప్రతినిధి )**
మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ అన్నారు. గురువారం నార్సింగి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సందర్భంగా కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా నార్సింగి పోలీస్ స్టేషన్ ను పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. పరిశీలనలో భాగంగా స్టేషన్ సిబ్బంది పని తీరు, రికార్డులను, కేసుల దర్యాప్తు తీరును పర్యవేక్షణ చేశానని, పని తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. సిబ్బంది కి పలు సూచనలు చేస్తూ ఫ్రెండ్లీ, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, అందరితో కలుపుగోలుగా ఉంటూ ప్రజలలో నమ్మకాన్ని కలిగించాలని అన్నారు. ఫిర్యాదు దారుడు మధ్యవర్తి లేకుండా నేరుగా స్టేషన్ కు వచ్చేలా ధైర్యం కలిగించాలని అన్నారు. సీసీ కెమెరాల తో నేరాలను అరికట్టగలమని, ఒక్క కెమెరా వంద పోలీసుల తో సమానమని, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా గ్రామ పెద్దలతో సంప్రదించాలని అన్నారు. సైబర్ నేరాలు, మత్తు పదార్థాల ను అరికట్టాలని, మత్తు పదార్థాల వాడకం వల్ల జరిగే అనర్థాల పై, సైబర్ మోసాల పై ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్టేషన్ పరిధి లో అసాంఘిక కార్యకలాపాలు ఎక్కువగా లేవని, జాతీయ రహదారి ఉండడం వల్ల ప్రమాదాల కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని అన్నారు. రహదారి పై పోలీసులు క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహించి, ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. గణేష్ నవరాత్రులు, మిలాద్ ఉన్ నబీ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకున్నట్లుగానే దసరా ఉత్సవాల సందర్భంగా జరిగే దేవి నవరాత్రులు కూడా ప్రశాంత, ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించుకుందామని పిలుపు నిచ్చారు. మండల ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలను తెలిపారు. స్థానిక ఎస్ఐ బీమరి సృజన, ఏఎస్ఐ మిస్బాఉద్దీన్, రవీందర్, హెడ్ కానిస్టేబుళ్ళు మురళి, రత్నం, మల్లేశం, రఫీకుద్దీన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జీవితం ఒక మార్గదర్శకం



**–మండల అధ్యక్షుడు చాకలి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు...**

**మొయినాబాద్ సెప్టెంబర్ 26:మన వార్త ప్రతినిధి**
నేటి తరానికి చాకలి ఐలమ్మ జీవితం ఒక మార్గదర్శకమని రజక అభివృద్ధి సంస్థ మండల అధ్యక్షుడు చాకలి వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మొయినాబాద్ రజక సంఘం అధ్యక్షులు చాకలి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సాయుధ పోరాటంతో పెత్తందారు అణచివేతను వ్యతిరేకిస్తూ.. సమానత్వం కోసం పోరాడిన మహా గొప్ప మహనీయురాలని సమాజానికి ఆమె సేవలను గుర్తు చేస్తూ..నేటి తరానికి ఆమె ఒక మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక అభివృద్ధి సంస్థ చేవెళ్ల నియోజకవర్గం యువసేన అధ్యక్షులు అరవింద్ రజక, మండల ఉపాధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్,లవని మల్లేష్, కార్యదర్శి విక్రమ్, మొయినాబాద్ గ్రామ అధ్యక్షుడు పెండ్యాల నరసింహ,మండల పిఎసిఎస్ చైర్మన్ మందాడి చంద్రారెడ్డి, చాకలి బిక్షపతి, నవీన్,శ్రీనివాస్, యాదయ్య, రఘు, బ్యాగరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు, మురికి కాలువలు లేక కుంటలుగా మారిన కాలనీ దారులు




**జహీరాబాద్, సెప్టెంబర్ 26 (మన వార్త):** నివాసాల మధ్య రోడ్లు, మురికి కాలువలు లేక, వర్షం నీరు కాలనీల మధ్య ఆగి కుంటలు తలపిస్తున్నాయని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండల పరిధి లోని గురుజువాడ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు జల మయమైన దళిత కాలనీ ప్రజల సమస్యలు ప్రజా పాలనలో పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ నిధులు లేవని పంచాయతీ కార్యదర్శులు చేతు లెత్తేస్తున్నారని, గత 20 నెలల నుండి 20 పైసల నిధులు రాలేదని కార్యదర్శులు చెపుతున్నారని, అలాంటప్పుడు గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను ఎందుకు నియమించారని నిలదీస్తున్నారు. అధికారులకు నెల నెల ప్రభుత్వ జీతాలు తప్పా, వారితో ప్రజలకు ఒరిగిన సేవలు లేవని విమర్శిస్తున్నారు. గ్రామంలో పారిశుధ్యం లోపించి, విషపూరిత దోమలు పెరిగి చిన్న పిల్లలు, వృద్ధులు డెంగీ, మలేరియా వంటి జ్వరాలతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని అంటున్నారు. ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకునే ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇప్పటికైనా ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

## మద్యం షాపుల టెండర్లకు దరఖాస్తుల ఆహ్వానం

**–ఈనెల 26 నుంచి అక్టోబర్ 18 వరకు దరఖాస్తుల స్వీకరణ...**
**–జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి కె.చంద్రశేఖర్...**

**హన్మకొండ సెప్టెంబర్ 26 (మనవార్త ప్రతినిధి) :** జిల్లాలో మద్యం షాపుల టెండర్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వరంగ ల్ అర్బన్ జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారి కె.చంద్రశేఖర్ తెలిపారు. శుక్ర వారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లా పరిధిలోని వరంగల్ అర్బన్,ఖిలావరంగల్, హనుమ కొండ,కాజీపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఏ4,67 షాపులు ఉన్నాయన్నారు.ఇందులో 16 షాపులకు డ్రా పద్ధతిలో గౌడ 15, ఎస్సీ 10,ఎస్టీలకు 1 చొప్పున రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు.మిగిలిన 41 షాపులకు ఓపెన్ కేటగిరిలో దరఖాస్తులు చేసుకోవాలని, ఒక్కొక్కవ్యక్తి 3 లక్షల రూపాయలను డీడీ లేదా చలానాద్వారా చెల్లించాలన్నారు. ఆధార్ కార్డ్,పాన్ కార్డ్,మూడు ఫోటోలను దరఖాస్తుతో జతచేయాలన్నారు. టెండర్ దరఖాస్తులను హనుమకొండ కలెక్టరేట్లోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ఈనెల 26 నుంచి అక్టోబర్ 18న సాయంత్రం 6 గంటల వరకు అందజేయాలని కోరారు.అక్టోబర్ 23న జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సమక్షంలో కలెక్టరేట్ లో డ్రా పద్ధతిలో షాపులను కేటాయించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 1 నుంచి నూతన షాపులను కేటాయించడం జరుతుందన్నారు. ఆసక్తికల వారు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సీఐలు కాజీపేట ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్,హనుమకొండ ఎక్సైజ్ సీఐ దుర్గా భవాని,ఖిలావరంగల్ ఎక్సైజ్ సీఐ రాజు,వరంగల్ అర్బన్ ఎక్సైజ్ సీఐ ప్రభాకర్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన డీఏ క్రిస్టినా ఇవాంజిలీన్



**జహీరాబాద్, సెప్టెంబర్ 26 (మన వార్త):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిది అల్లీపూర్ నివాసితురాలు డిఎ క్రిస్టినా ఇవాంజీలీన్ గ్రూప్ 1 సర్వీస్ లో డిప్యూటీ కలెక్టర్ గా నియమితులయ్యారు. అల్లిపూర్ వెంకటేశ్వర కాలని నివాసితులైన డీ ఆనంద్, శ్రీమతి సుగుణ గార్ల కుమార్తె, ఎలూరి కిరణ్ కుమార్ భార్య అయిన డిఎ ఇవాంజీలీన్ గ్రూప్ 1 లో ప్రతిష్టాత్మకమైన సేవల్లో డిప్యూటీ కలెక్టర్ హోదాకు ఎంపిక కావడం తో కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విజయంపై ఆమె మాట్లాడుతూ నా విజయాన్ని నా కుటుంబానికి అంకితం చేస్తున్నానీ, వారి నిరంతర సహకారం, ప్రోత్సాహం లేకుండా ఈ స్థాయికి చేరుకోలేక పోయేదాన్ని అని అన్నారు. వచ్చిన ఉన్నత హోదా అవకాశంతో చట్ట పరిధి లో బాధిత ప్రజలకు న్యాయం చేస్తూ, ప్రజా అభిమానాని పొందుతానని అన్నారు.

## కందుకూర్ లో టిడబ్ల్యూజెఎఫ్ మూడవ మహాసభ

**– మహాసభ లో దుద్దిల్ల శ్రీధర్ బాబు తో కలిసి పాల్గొన్న ఎలుగంటి మధుసూదన్ రెడ్డి...**



**చేవెళ్ల నియోజకవర్గం సెప్టెంబర్ 26:మన వార్త ప్రతినిధి** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మహాసభ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కించన గారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తో కలిసి మహాసభలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య కార్యదర్శి బసవ పున్నయ్య జిల్లా కార్యదర్శులు, జర్నలిస్టులు,నాయకులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, సెప్టెంబర్ 26, మనవార్త.**
మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడను, జిల్లా పరిషత్ హై స్కూల్ లో వంటగదిని నిర్మించాలని, అదేవిధంగా పాఠశాల నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం జిల్లా విద్యాధికారి విజయ కుమారికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డితో కలిసి మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. దేవిధంగా పాత జిల్లా పరిషత్ హై స్కూల్ గదుల నిర్మాణాన్ని వచ్చే అకాడమిక్ ఇయర్ వరకు, ప్రభుత్వ నిధులు, సర్వ శిక్ష అభియాన్ నిధులతో కానీ గదులను పూర్తి చేయాలని డిఈవో ను కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి కోరారు.

## లలిత మహా త్రిపుర సుందరి దేవి ఆలయాన్ని అభివృద్ధి చేసే భాధ్యత నాది..

**–వచ్చే శరన్నవరాత్రి ఉత్సవాల వరకు ఆలయన్నీ అభివృద్ధి లో భాగంగా పూర్తిగా నిర్మాణం ఎమ్మెల్సీ నిధులనుంచి కేటాయిస్తా...**
**–టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎమ్మెల్సి డాక్టర్ బల్మూర్ వెంకట్...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 26( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ నియోజకవర్గం లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎమ్మెల్సి బల్మూర్ వెంకట్ శుక్రవారం పర్యటించారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గం లోని శాలపల్లి ఇందిరానగర్ గ్రామంలోని న్యూ కాలనీ శ్రీ లలిత మహా త్రిపుర సుందరి దేవి పీఠం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.బల్మూర్ వెంకట్ కు ఆలయ ప్రధాన అర్చకులు కళ్యాణ్ రామ్ శర్మ , కార్తీక్ శర్మ మరియు ఆలయ కార్య నిర్వాహకులు వాణి మరియు కాలనీ వాసులు టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎమ్మెల్సి డా. బల్మూర్ వెంకట్ ను ఆలయన్నీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలనీ,ఆలయం అభివృద్ధి కి నోచుకోలేక సాక్షత్తు ఆ జగన్మాతనే మీ దగ్గరనుంచి సహాయ సహకారాలను అర్థిస్తోందని ఆలయన్నీ ఏ ఒక్క నాయకుడు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు.ఎన్నికల సమయంలో నేనంటే నేను అభివృద్ధి చేస్తానని చెప్పిన నాయకులూ కనీసం ఆలయం ముందునుచి వెళు న్నక్రమాలో అమ్మవారిని దర్శించుకోలేని దౌర్భాగ్యం ఏర్పడిందని ఆలయ సమస్యలను వివరించారు.అనంతరం వెంకట్ మాట్లాడుతూ ఆ లలిత అమ్మవారి అనుగ్రహంతో హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలన్నారు.ఎందరో నాయకులూ ఎన్నికల లలో గుడికి వచ్చి హామీలు ఇచ్చారు. కానీ అమ్మ దేవాలయ అభివృద్ధి కి నోచుకోకపోవడం ఇక్కడి స్థానిక శాసన సభ్యుని పనితీరు ఎందో కనిపిస్తుందన్నారు.ఎలక్షన్ల ముందు లలిత దేవాలయ అభివృద్ధి కి ఎమ్మెల్యే గా గెలిచిన వెంటనే పది లక్షల రూపాయలతో ఆలయన్నీ అన్ని రకాలుగా అభివృధి చేస్తా అన్న మాటలు ఎక్కడ పోయాయి అని ప్రశ్నించారు.ని రాజకీయ లబ్ది కోసం కుటుంబాన్ని , దేవుళ్లను రోడ్డుమీదకు తీసుకొచ్చి గెలిచావు అనాడు నువ్వు ఇచ్చిన హామీలు ఎక్కడ పోయాయి కౌశిక్ రెడ్డి అని ప్రశ్నించారు.ప్రజా ప్రభుత్వం 30 కోట్ల రూపాయల నిధులను హుజురాబాద్,జమ్మికుంట పట్టణాలకు విడుదల చేస్తే నువ్వు డప్పు కొట్టుకుంటున్నావు అని ఎద్దేవ చేశారు.నువ్ తెస్తా అన్న 1000 కోట్లు ఎక్కడ పోయినవి కౌశిక్ రెడ్డి అని అడిగారు.హుజురాబాద్ పర్యటనలో భాగంగా న సోదరులు చిన్నల శ్రీకాంత్ యాదవ్ , ఉమ్మడి సందీప్ జర్నలిస్ట్ అఖిల్ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయాన్ని సందర్శించి అమ్మవారి అశీసులు పొందాలని కోరగా నేను అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది . ఆలయ కార్యనిర్వాహకులు గ్రామప్రజలు కోరిక మేరకు పూర్తి స్థాయిలో 100 శాతం ఆలయాన్ని అభివృధి చేసే పూర్తి భాధ్యత నాది అమ్మవారి మాట ఇస్తున్నాఅని చెప్పారు.అమాటకు ప్రజలు సంతోషించారు.ఎన్నికల ముందు నాయకులూ తిరిగే క్రమంలో ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మాటలు ఇచ్చారు అని గ్రామా ప్రజలు తెల్పగా స్థానిక ఎమ్మెల్యే 10 లక్షల రూపాయలతో ఆలయాన్ని అభివృధి చేస్తానని మాట ఇచ్చారని ఇంత వరకు ఆలయాన్ని సందర్శించచలేదని గ్రామా ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. పిలవగానే వచ్చి గ్రామా ప్రజలకు ఒక్క మాటతో సమస్యలను అర్థం చేసుకొని హామీ ఇవ్వడం పట్ల చాల సంతోషంగా వుందని, ఇలాంటి నాయకుడే భవిషత్ తరాలకు కావాలని చెప్పారు. ఈ కార్యక్రమలో భవాని దీక్షాపరులు , గ్రామా ప్రజలు,మహిళలు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు .



## పువ్వులను పూజించడం తెలంగాణ గొప్ప సంస్కృతి: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్

**–జిల్లా ప్రజలకు,పోలీస్ కుటుంబ సభ్యులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు...**
**–జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు...**

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 26 ( మన వార్త ప్రతినిధి)** తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆట పాటలు,కోలాటాల మధ్య బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.ఈయొక్క కార్యక్రమానికి జిల్లా ఎస్పీ హాజరై వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగ అని ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా, కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయి అని అన్నారు.ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తాము, కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయం ఒక తెలంగాణ లో మాత్రమే ఉందన్నారు. తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మని మరియు తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయి. తెలిపారు. పోలీసు వారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని అన్నారు.ఈసందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బంది,వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతూ సాంప్రదాయ ఉత్సాహాన్ని పంచుకున్నారు.మహిళా పోలీస్ సిబ్బంది అందరూ రంగురంగుల చీరలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో వేడుకను జరిపారు.అలాగే అందంగా,సాంప్రదాయ శైలిలో బతుకమ్మలను రూపొందించిన వారికి ప్రత్యేక బహుమతులను ప్రదానం చేసి సత్కరించారు.ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి,శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ రవి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి,ఏ. ఓ పద్మ,ఎస్.ఐ లు ,సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# సల్మాన్ ఖాన్ అంత పోరాటం చేశాడా?



భారీ పారితోషకాలు పుచ్చుకునే సినీ స్టార్లకు ఏం సమస్యలుంటాయిలే.. వాళ్ల జీవితం అంతా పూల పాన్పు అనుకుంటాం. కానీ వాళ్లలో కూడా వ్యక్తిగతంగా, ఆరోగ్య పరంగా అనేక సమస్యలు ఎదుర్కొనే వాళ్లుంటారు. బాలీవుడ్ సూపర్ స్టార్లలో ఒకడైన సల్మాన్ ఖాన్ ఈ కోవలోకే వస్తాడు. ఆయన లవ్ లైఫ్ ఎప్పుడూ సజావుగా సాగలేదు. వేర్వేరు వ్యక్తులతో ప్రయత్నించినా.. ఏ బంధం ఎక్కువ కాలం నిలవలేదు. చివరగా రొమేనియా భామ లులియా వాంటూర్‌తో ప్రేమలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. కానీ ఇప్పుడు వీరి బంధం గురించి ఏ న్యూస్ లేదు. 60 ఏళ్ల దగ్గర పడుతున్నప్పటికీ బ్రహ్మచారిగానే ఉండిపోయాడు సల్మాన్. ఎక్కువ కాలం నిలబడని బంధాలకు తోడు.. తనకున్న ఆరోగ్య సమస్యలు కూడా సల్మాన్ పెళ్లి చేసుకోకపోవడానికి కారణాలని అంటారు. కాజోల్, ట్వింకిల్ ఖన్నా హోస్ట్ చేస్తున్న టీవీ షోలో అతను తన సమస్యల గురించి చెప్పిన మాటలు అభిమానులను కదిలించేశాయి. సల్మాన్‌కు ఏడున్నరేళ్లుగా ట్రిగెనిమల్ న్యూరాల్జియా అనే వ్యాధితో పోరాడుతున్నాడట. అది నరాలకు సంబంధించిన సమస్య. దీని వల్ల ప్రతి నాలుగైదు నిమిషాలకు ముఖంలో నొప్పి మొదలవుతుందట. దీని కోసం రోజూ పెయిన్ కిల్లర్లు వాడాల్సి వస్తుందట. నొప్పి తగ్గించుకోవడానికి సల్మాన్ ఒక క్రిటికల్ సర్జరీ కూడా చేసుకున్నాడట. దాంతో నొప్పి పూర్తిగా తగ్గిందని సల్మాన్ తెలిపాడు. ట్రిగెనిమల్ న్యూరాల్జియా వల్ల ఆత్మహత్య ఆలోచనలు కూడా వస్తాయట. ఈ సమస్య వల్ల సుసైడ్ చేసుకునే కేసులు పెద్ద సంఖ్యలోనే ఉంటాయని సల్మాన్ వెల్లడించాడు. ఈ జబ్బుతో పోరాడుతూనే విరామం లేకుండా సినిమాల్లో నటిస్తూ సాగినట్లు సల్మాన్ తెలిపాడు. తనకున్న ఈ సమస్య గురించి ఇప్పుడు బహిర్గతం చేయడానికి కారణం.. ఆ జబ్బు గురించి జనాల్లో అవగాహన పెంచడమే అని.. ఒకప్పటితో పోలిస్తే చికిత్స ఎంతో మెరుగైందని.. పూర్తిగా నివారించడం సాధ్యమే అని సల్మాన్ అంటున్నాడు. మొత్తానికి ఒక తీవ్ర సమస్యతో సల్మాన్ ఏడున్నరేళ్లుగా పోరాడుతున్న సంగతి తెలిసి అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రాజకీయ వ్యాఖ్యలపై కెప్టెన్ సూర్యకుమార్‌కు ఐసీసీ వార్నింగ్




టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు అంతర్జాతీయ క్రికెట్ మండలి నుంచి హెచ్చరిక ఎదురైంది. పాకిస్థాన్‌తో మ్యాచ్ అనంతరం చేసిన రాజకీయ వ్యాఖ్యల విషయంలో ఆయన గురువారం ఐసీసీ మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్సన్ ముందు విచారణకు హాజరయ్యాడు. భవిష్యత్తులో అధికారిక ప్రెస్ కాన్ఫరెన్స్‌లలో ఇలాంటి రాజకీయ పరమైన వ్యాఖ్యలు చేయవద్దని కమిటీ ఆయనకు స్పష్టంగా సూచించినట్లు సమాచారం. దుబాయ్‌లో ఆసియా కప్‌లో భాగంగా ఈ నెల 21న పాకిస్థాన్‌తో జరిగిన గ్రూప్-ఏ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. అనంతరం సూర్యకుమార్ మాట్లాడుతూ, ఈ గెలుపును పహల్గామ్ ఉగ్రదాడి బాధితులకు అంకితం ఇస్తున్నామని, అలాగే 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా ప్రస్తావించాడు. క్రీడాస్ఫూర్తిని మించినవి కొన్ని ఉంటాయని సూర్య వ్యాఖ్యానించాడు. ఈ వ్యాఖ్యలపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఐసీసీకి ఫిర్యాదు చేయడంతో ఈ విచారణ జరిగింది. బీసీసీఐ అధికారులు హేమాంగ్ అమిన్, సుమీత్ మల్లాపూర్కర్ కూడా సూర్యకుమార్‌తో పాటు విచారణకు హాజరయ్యారు. విచారణలో భాగంగా ప్రెస్ కాన్ఫరెన్స్ వీడియో క్లిప్పులను చూపించగా, ఆ వ్యాఖ్యలు తాను చేసినవేనని సూర్య అంగీకరించినట్లు తెలిసింది."ప్రతి ఒక్కరూ రాజకీయాలు మాట్లాడటం ప్రారంభిస్తే, పరిస్థితిని అదుపు చేయడం కష్టమవుతుంది" అని ఐసీసీ కమిటీ సూర్యకుమార్‌కు వివరించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ మ్యాచ్ సందర్భంగా టాస్ సమయంలో, మ్యాచ్ ముగిశాక ఇరుజట్ల ఆటగాళ్లు కరచాలనం చేసుకోకపోవడం కూడా ఉద్రిక్తతలకు అద్దం పట్టింది. ఇదిలా ఉండగా, భారత్ చేసిన ఫిర్యాదు మేరకు ఇద్దరు పాకిస్థాన్ ఆటగాళు కూడా విచారణను ఎదుర్కోనున్నారు. సూపర్-4 మ్యాచ్ సందర్భంగా అనుచిత, రాజకీయ సైగలు చేశారని ఆరోపిస్తూ సాహిబ్జాదా ఫర్హాన్, హరీస్ రవూఫ్‌లపై బీసీసీఐ ఫిర్యాదు చేసింది. బ్యాట్‌తో తుపాకీ పేల్చినట్లు ఫర్హాన్, విమానం కూలినట్లు రవూఫ్ సంజ్ఞలు చేయడం వివాదాస్పదమైంది. బంగ్లాదేశ్‌తో మ్యాచ్ ఉన్నందున వారు నిన్న విచారణకు హాజరుకాలేదని, ఈ రోజు కమిటీ ముందు హాజరవుతారని తెలిసింది.

# సెలబ్రెటీలను ఫ్యాన్స్‌గా మార్చిన ఓజీ



స్టార్ ఇమేజ్ సంపాదించిన హీరోలందరికీ బయటి పెద్ద సంఖ్యలో అభిమానులుంటారు. కొందరికి ఆ నంబర్ కోట్ల సంఖ్యలో ఉంటుంది. ఐతే దీంతో పాటుగా ఇండస్ట్రీలో కూడా పెద్ద సంఖ్యలో అభిమానులను సంపాదించుకుని.. సగటు అభిమానుల్లా వారినీ ఎగ్జైట్ చేసే స్టార్ పవర్ కొందరికే ఉంటుంది. అలాంటి అరుదైన కోవకే చెందుతాడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. మెగాస్టార్ చిరంజీవి తమ్ముడు అనే గుర్తింపుతో ఇండస్ట్రీలోకి వచ్చి.. కొన్నేళ్లకే తనకంటూ సొంత బాణీ ఏర్పరుచుకుని.. తొలిప్రేమ, తమ్ముడు, బద్రి, ఖుషి చిత్రాలతో 2000కు అటు ఇటు యువతను ఉర్రూతలూగించిన ఘనత పవన్ సొంతం. ఆ సమయంలో సామాన్య యువతగా ఉన్న అనేకమంది తర్వాత సినీ రంగంలోకి వచ్చారు. నటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులు అయ్యారు. వాళ్లందరూ పవన్ పేరు చెబితే చాలు ఊగిపోతారు. పవన్ అభిమానులకు నచ్చేలా సినిమాలు చేస్తే, ఆయన సినిమాలకు పాజిటివ్ టాక్ వస్తే.. ఈ సెలబ్రెటీస్ అందరూ సామాన్య అభిమానుల్లా మారిపోతారు. ఇప్పుడు 'ఓజీ' సినిమా వాళ్లందరినీ వారిలోని ఫ్యాన్ బాయ్స్‌ను బయటికి తీసుకొస్తోంది. నిన్న హైదరాబాద్‌లో అనేక ప్రిమియర్ షోలు సెలబ్రెటీలతో నిండిపోయాయి. ఏఎంబీ, ప్రసాద్ మల్టీప్లెక్స్, విమల్ థియేటర్లు సెలబ్రెటీలతో కళకళలాడాయి. దిల్ రాజు, నాగవంశీ, ఎస్కేఎన్ లాంటి వాళ్లు ఓజీ షర్టులతో థియేటర్లకు వచ్చారు. సందీప్ రెడ్డి వంగ, కొరటాల శివ లాంటి ప్రముఖులు బిగ్ స్క్రీన్లలో సినిమాలు చూశారు. ఇక సోషల్ మీడియాలో అయితే పవన్ అన్నయ్య చిరంజీవి తమ్ముడి సినిమా సక్సెస్‌తో పరమానందభరితుడై పోస్టు పెట్టారు. మెగా హీరోల్లో చాలామంది తాము సెలబ్రెటీలమని మరిచిపోయి.. నిన్నట్నుంచి సగటు పవన్ ఫ్యాన్స్‌లాగే వ్యవహరిస్తున్నారు. పవన్‌కు హిట్టు వస్తే ఇండస్ట్రీ మొత్తం సంతోషం కనిపిస్తోంది. యాంటీ ఫ్యాన్స్ కూడా ఈసారి సినిమాను పెద్దగా టార్గెట్ చేయట్లేదు. ఇలాంటి అభిమానం కొందరికే దక్కుతుందని చెప్పాలి.

# సోల్ ఆఫ్ జటాధర




నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందించే ఈ పాన్ -ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. అద్భుతమైన విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో తెరకెక్కుతున్న జటాధర నవంబర్ 7న గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. మేకర్స్ తాజాగా ఫస్ట్ ట్రాక్ 'సోల్ ఆఫ్ జటాధార'ను విడుదల చేశారు. సాంప్రదాయ సంగీతం, ఆధ్యాత్మిక టచ్ కలిసిన ఈ స్వరాలు మనల్ని జటాధర ప్రపంచంలోకి తీసుకెళ్తాయి. రాజీవ్ రాజ్ కంపోజ్ చేసి, స్వయంగా పాడిన ఈ ఆడియో గ్లింప్స్ అందరిని ఆకట్టుకుంది. జీ స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అర్జు అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హల్, నిఖిల్ నందా నిర్మిస్తున్నారు.

# ఆద్యంతం థ్రిల్ చేసే సిరీస్



అప్లాజ్ ఎంటర్టైన్మెంట్ సంస్థతో కలిసి నెట్‌ఫ్లిక్స్ 'ది గేమ్: యు నెవర్ ప్లే అలోన్' అనే ఓ సరికొత్త తమిళ థ్రిల్లర్‌ను ప్రేక్షకులు ముందుకు తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. రాజేష్ ఎం సెల్వ దర్శకత్వం వహిస్తున్న ఈ సిరీస్‌లో శ్రద్ధ శ్రీనాథ్, సంతోష్ ప్రతాప్ కీలక పాత్రలలో నటిస్తున్నారు. మేకర్స్ గురువారం ట్రైలర్‌ని విడుదల చేశారు. సిరీస్ అక్టోబర్ 2న స్ట్రీమింగ్‌కి సిద్ధమవుతోంది. నిజానికి ఫన్ కోసం ఆటలు ఆడాలి. కానీ అదే ఆట ఆడుతుంటే నిజజీవితంలో కొన్ని సంఘటనలు చోటు చేసుకుంటే ఎలా ఉంటుంది? ఇప్పుడు సరికొత్త తమిళ థ్రిల్లర్ సిరీస్ ట్రైలర్ చూస్తుంటే కూడా అలాంటి ఫీలింగే కలుగుతుంది. వర్చువల్ గేమ్ ఆడుతున్నప్పుడు నిజ జీవితంలో దానివల్ల సంఘటనలు చోటు చేసుకున్నట్టుగా ఈ థ్రిల్లర్ ట్రైలర్ కనిపిస్తోంది. అక్టోబర్ రెండో తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సిరీస్ ట్రైలర్ చూస్తుంటే ఎన్నో సీక్రెట్స్ మరెన్నో మాస్కులు ఆవిష్కృతం కాబోతున్నట్టు కనిపిస్తోంది. దర్శకుడు రాజేష్ ఎం. సెల్వా మాట్లాడుతూ, 'ఈ సిరీస్‌తో మేం సృష్టించే ప్రపంచాలు, మనం జీవించే జీవితాల మధ్య సున్నితమైన గీతను అన్వేషించాలనుకున్నాను. సిరీస్ ఫ్యామిలీ డ్రామా, కాంప్లికేటెడ్ రిలేషన్స్ తో కూడిన ఓ థ్రిల్లర్. హైపర్-కనెక్టెడ్ యుగంలో ఏదీ కేవలం వర్చువల్‌గా మిగలదు. తెరపై జరిగే విషయం వాస్తవంలోకి చొచ్చుకొస్తుంది, నియంత్రించలేని పరిణామాలతో. ప్రతి మాస్క్ వెనుక ఒక సత్యం దాగి ఉంటుంది. నెట్‌ఫ్లిక్స్‌తో నా మొదటి తమిళ ఒరిజినల్‌గా నా విజన్ జీవం పోసుకోవడం అత్యంత ఆనందకరమైన అనుభవం' అని అన్నారు. 'స్వతంత్ర మహిళగా, అదే సమయంలో గేమింగ్ డెవలపర్‌గా ఉన్న పాత్రలోకి అడుగుపెట్టడం థ్రిల్లింగ్‌గా అనిపించింది. నా పాత్ర సృష్టించిన ప్రపంచమే ఆమెకు వ్యతిరేకంగా మారి, ఆమె తప్పించుకోలేని భయంకరమైన వాస్తవంగా మారిన థ్రిల్లర్ జోన్‌లోకి ప్రవేశించడం సవాలుగా అనిపించింది. రాజేష్‌తో కలిసి పనిచేయడం ఈ ప్రయాణాన్ని మరపురానిదిగా చేసింది. నెట్‌ఫ్లిక్స్‌తో ఈ కథకు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు అను సంధానం కావాలని ఆశిస్తున్నాం. ఇది తప్పకుండా మీకు ఆద్యంతం థ్రిల్ ఇస్తుంది' అని శ్రద్ధా శ్రీనాథ్ చెప్పారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## మర్డర్ కేసులో నిందితుడికి జీవిత ఖైదు మరియు 5000 జరిమానా...

**-జిల్లా ఎస్పీ. డి. వి శ్రీనివాస రావు ఐపిఎస్...**



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 26( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం సంఘయిపల్లి గ్రామానికి చెందిన చేవ్వా ప్రవీణ్ (25) పాత కక్షలతో గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ పై పొలంలో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్పీ తెలిపారు. ఈ ఘటనపై అప్పటి ఎస్సై సుభాష్ గౌడ్ కేసు నమోదు చేసి, అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రామాయంపేట్ సీఐ శ్రీధర్, ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ వెంకట రాజా గౌడ్ సమగ్ర దర్యాప్తు చేసి, సాక్ష్యాలను ప్రవేశపెట్టారు. జిల్లా జడ్జి శ్రీమతి నీలిమ నిందితుడు ప్రవీణ్‌కు జీవిత ఖైదు మరియు రూ. 5,000 రూపాయల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసు తీర్పులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ , లైసోనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విట్టల్, సీడీఓ అశోక్ ప్రత్యేకంగా సహకరించారన్నారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, మాట్లాడుతూ, ఈ తీర్పు ద్వారా నేరస్తులకు గట్టి హెచ్చరిక లభించిందని, భవిష్యత్తులో ఎవరైనా నేరపూరిత చర్యలకు పాల్పడితే చట్టం ఎట్టి పరిస్థితుల్లోనూ వదలదని ప్రజలకు హామీస్తున్నానని అన్నారు. శిక్ష పడేందుకు కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అభినంధించారు.

## వెస్ట్ భీంరెడ్డి నగర్, హనుమాన్ టెంపుల్ లో శరన్నవరాత్రుల పూజలు



**-ముఖ్య అతిథిగా సింగిరెడ్డి పద్మారెడ్డి...**

**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, సెప్టెంబర్ 26, మనవార్త**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలో వెస్ట్ భీమ్రెడ్డి నగర్ కాలనీ, హనుమాన్ టెంపుల్ లో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి. ఈ సందర్భంగా పద్మా రెడ్డి మాట్లాడుతూ ఈ పూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని ప్రజలందరికీ ముందుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం జరిగిన అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రవి ప్రసాద్, శివశంకర్, మహిళా మండల సభ్యులు రజిత, హేమలత, అన్నపూర్ణ, లత, వాణి, అరుణ, పద్మ, హేమ, నిర్మల, శోభ, అనిత డివిజన్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఐవీఎఫ్ ఆధ్వర్యంలో చీరల పంపిణి...




**వేములవాడ సెప్టెంబర్ 26 (మన వార్త)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఐవీఎఫ్ ఆధ్వర్యంలో శ్రీపార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయం వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆలయంలో శుక్రవారం రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ సూచన మేరకు రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి రాజన్న ఆలయం లో నిరుపేదలకు చీరల పంపిణి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో రాజన్న సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు మురంశెట్టి శ్రీనివాస్ నాగరాణి నలబెల్లి రాజన్న దేవాలయ వ్యవస్థాపకులు తాటిపల్లి రవీందర్ గుప్తా భువనగిరి ఐవీఎఫ్ జిల్లా వాణిజ్య శాఖ అధ్యక్షులు కూకటపు చంద్రశేఖర్ గుప్తా రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి యాదాద్రి భువనగిరి జిల్లా రాజకీయ విభాగ చైర్మన్ లెంకలపల్లి శ్రీనివాస్ గుప్తా ఐవీఎఫ్ భువనగిరి పట్టణ అధ్యక్షులు చీకటమల్ల రాములు కార్యదర్శి బిజ్జాల శ్రీనివాస్ వాసవి క్లబ్ భువనగిరి జోన్ చైర్మన్ ఆకుల రమేష్ గుప్తా భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాల్వేరు ఉపేందర్ కొలిపాక కృష్ణ వేములవాడ పట్టణ అన్న పూర్ణ సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ పవన్ నిరుపేద మహిళలు ఆలయ పరిధిలో మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కు తొమ్మిది రోజులు సెలవు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 26( మన వార్త ప్రతినిధి):** సాధారణ, పండుగ నేపథ్యంలో వ్యవసాయ మార్కెట్ కు తొమ్మిది రోజులపాటు సెలవులు ఉంటాయని మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్నా సదానందం తెలిపారు. ఈనెల 27, 28 సాధారణ సెలవులు, 29న వ్యాపారులు గుమస్తాల కోరిక మేరకు సెలవు, 30న దుర్గాష్టమి, అక్టోబర్ 01 మహార్నవమి, 02న గాంధీ జయంతి, విజయదశమి, 03న దసరా మరసటి రోజు సెలవు, 4,5 న సాధారణ సెలవులు వున్నట్లు తెలిపారు. తిరిగి 06వ తేది నుండి మార్కెట్ లో క్రయా విక్రయాలు కొనసాగుతాయి. కావున రైతులు గమనించి ఈ వారాంత సెలవులలో వ్యవసాయ ఉత్పత్తుల ను మార్కెట్ యార్డుకు తేవద్దని తెలిపారు.

## వట్టిమాటలు కట్టిపెట్టవో కౌశిక్ రెడ్డి..

**-ఇన్చార్జి ప్రణవ్...**




**జమ్మికుంట,26( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ఉప ఎన్నికల తర్వాత హుజురాబాద్ అభివృద్ధికి సంబంధించి రూపాయి నిధులు కూడా విడుదల కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 20 నెలల్లో ఇన్చార్జిగా హుజురాబాద్, జమ్మికుంట పట్టణాల అభివృద్ధికి 30 కోట్లు, ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా 10 కోట్లు, హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి అదనంగా మరో కోటి ఎనిమిది లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక వీడియోను ఆయన రిలీజ్ చేశారు. నిధులు మంజూరు చేసినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేకంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి సోషల్ మీడియాలో బోగస్ ప్రచారాలు చేస్తూ అబద్ధపు మాటలు మాట్లాడుతున్నాడని, ఉప ఎన్నిక తర్వాత ఎమ్మెల్సీగా అయిన నాటినుండి కౌశిక్ రెడ్డి ప్రభుత్వ విప్ గా కొనసాగుతూ హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి రూపాయి నిధులు కూడా తీసుకురాలేదని, చిత్తశుద్ధి ఉంటే ఎన్ని నిధులు మంజూరు చేశారో తెలుపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఇన్చార్జిగా తాను బాధ్యతలు తీసుకున్న తర్వాత నియోజకవర్గ అభివృద్ధి గురించి పలుమార్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని దానికి సానుకూలంగా స్పందించి వారు నిధులు మంజూరు చేశారని, విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తూ హుజురాబాద్ కు ఐటీఐ (ఏటీసి) కాలేజీ కూడా మంజూరు చేసిందని తెలిపారు. ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో వీణవంక నుండి నరసింగాపూర్ వెళ్లాల్సిన ప్రధాన రహదారిని పూర్తి చేయలేని కౌశిక్ రెడ్డి 30 కోట్ల నిధులు తెచ్చారు అనడం హాస్యాస్పదమని, సొమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానిదైతే కేసీఆర్ ఇప్పించినట్టు బిల్డప్ కొట్టడం చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ కు మరిన్ని నిధులు తీసుకువచ్చి హుజరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామని అన్నారు.

## ఖాళీ కడుపుతో కొబ్బరి తింటే లాభమా?



రోజూ పచ్చి కొబ్బరి తినడం వల్ల ఆరోగ్యం, చర్మానికి రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయి. కొబ్బరి, దాని నీరు రెండూ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉన్నాయని అనేక అధ్యయనాలు వెల్లడించాయి. పచ్చి కొబ్బరిని అనేక వంటకాల్లో కూడా ఉపయోగిస్తారు. ఇది చర్మానికి, ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. రోజూ పచ్చి కొబ్బరి తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు తొలగిపోతాయి. పచ్చి కొబ్బరి శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించి గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. పచ్చి కొబ్బరిలో ఉండే కొవ్వులు చర్మానికి పోషణ అందించి, చర్మాన్ని మృదువుగా, హైడ్రేటెడ్ గా ఉంచడానికి సహాయపడతాయి. అలాగే కొబ్బరి నూనెలో ఉండే కొవ్వు ఆమ్లాలు చర్మ సమస్యలకు చెక్ పెడుతాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొబ్బరి తినడం వల్ల గట్ హెల్త్ ఇంప్రూవ్ అవుతుంది. అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, బ్లోటింగ్ వంటి సమస్యలను దూరం చేస్తుంది. ఖాళీ కడుపుతో పచ్చి కొబ్బరి తినడం వల్ల బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ ఆకలిని తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, ఇది బరువు తగ్గడానికి దోహదపడుతుంది. కొబ్బరిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు చర్మానికి మంచి మాయిశ్చరైజర్‌గా పనిచేస్తాయి. చర్మాన్ని మృదువుగా, కోమలంగా చేస్తుంది. కొబ్బరిలోని పోషకాలు ముఖ్యంగా ప్రోటీన్, ఐరన్ జుట్టుని పొడుగ్గా పెరిగేలా చేస్తుంది. దీంతో జుట్టు షైనీగా మారుతుంది. దీని వల్ల జుట్టు రాలడాన్ని తగ్గించి, ఒత్తుగా దృఢంగా పెరిగేలా చేస్తుంది. పచ్చి కొబ్బరి ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది చర్మాన్ని లోపలి నుండి మెరుగుపరచడంలో, ప్రకాశవంతంగా మార్చడంలో కూడా సహాయపడుతుంది. రోజూ పచ్చి కొబ్బరి తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడం ద్వారా, ఇది ఎల్లప్పుడూ వ్యాధుల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచుతుంది. మలబద్ధకానికి చక్కటి పరిష్కారం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. పచ్చి కొబ్బరిలో ఉండే ఫైబర్, ఆమ్లాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తాయి.

## ఉపవాసంలో సాబుదానా తింటున్నారా..?



నవరాత్రి ఉపవాస సమయంలో ఎక్కువగా సబుదాన తినడం వల్ల కలిగే ఆరోగ్యం తీవ్ర ప్రభావం ఉంటుందని చెబుతున్నారు. నవరాత్రి ఉపవాసంలో సాబుదాన తినడం వల్ల కలిగే దుష్ప్రభావాలు పోషకాహార నిపుణురాలు కిరణ్ కుక్రేజా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక వీడియోను షేర్ చేశారు. అందులో నవరాత్రి ఉపవాస సమయంలో చేసే కొన్ని తప్పులు మీ ఆరోగ్యానికి ఎలా హాని కలిగిస్తాయో హైలైట్ చేశారు. నవరాత్రి సమయంలో చాలా మంది ఉపవాసం ఉంటారు. కొందరు ఒకటి లేదా రెండు రోజులు ఉపవాసం ఉంటారు. మరికొందరు మొత్తం తొమ్మిది రోజులు ఉపవాసం ఉంటారు. అయితే, ఉపవాసంలో అనేక రకాల ఆహారాలు ఉండవు. బదులుగా, బంగాళాదుంప చాట్, బంగాళాదుంప కూర, సబుదాన కిచిడి లేదా బుక్వీట్ పిండి రోటీలు వంటి కొన్ని వంటకాలను మాత్రమే తీసుకుంటూ ఉంటారు. ముఖ్యంగా చెప్పాలంటే, ఉపవాస భోజనంలో సాబుదాన తప్పనిసరిగా ఉంటుంది. అయితే, దీనిని ఎక్కువగా తినడం ఆరోగ్యానికి హానికరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. సబుదాన..ఈ ముత్యం లాంటి తెల్లటి వస్తువు ఉపవాస భోజనంలో విస్తృతంగా వినియోగిస్తారు.. సబుదానలో కార్బోహైడ్రేట్లు, పిండి పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. జీర్ణం కావడం సులభం. అయితే, పోషకాహార నిపుణులు మాత్రం సబుదాన అతిగా తినడం పట్ల హెచ్చరిస్తున్నారు. నవరాత్రి ఉపవాస సమయంలో ఎక్కువగా సబుదాన తినడం వల్ల కలిగే ఆరోగ్యం తీవ్ర ప్రభావం ఉంటుందని చెబుతున్నారు. నవరాత్రి ఉపవాసంలో సాబుదాన తినడం వల్ల కలిగే దుష్ప్రభావాలు పోషకాహార నిపుణురాలు కిరణ్ కుక్రేజా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక వీడియోను షేర్ చేశారు. అందులో నవరాత్రి ఉపవాస సమయంలో చేసే కొన్ని తప్పులు మీ ఆరోగ్యానికి ఎలా హాని కలిగిస్తాయో హైలైట్ చేశారు. సబుదానాలో స్టార్చ్ అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర వేగంగా పెరుగుదలకు కారణమవుతుంది. అందువల్ల సబుదానను అధికంగా తినకుండా ఉండమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర పెరుగుదలకు దారితీస్తుంది. దీని గ్లైసెమిక్ ఇండెక్స్ (జీఐ) ఎక్కువ. షుగర్ పేషెంట్లు జీఐ తక్కువుండే ఆహారాలకే ప్రాధాన్యత ఇవ్వాలి. సాబుదానాలో కార్బోహైడ్రేట్ల శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మధుమేహంతో బాధపడేవారు సాబుదానాకు దూరంగా ఉండటం అత్యవసరం అంటున్నారు. ముఖ్యంగా నవరాత్రి ఉపవాసం సమయంలో కేవలం సగ్గుబియ్యం లేదా సాబుదానా మాత్రమే తీసుకోవడం వల్ల ఈజీగా బరువు తగ్గొచ్చు అనుకుంటారు కొందరు. కానీ, ఇది పొరపాటే అంటున్నారు. సాబుదానాలో కేలరీలు, కార్బోహైడ్రేట్లు రెండూ పుష్కలంగా ఉంటాయి. ఇది మీ బరువు తగ్గించడం పక్కన పెడితే మరింత వేగంగా మీ బరువును పెంచుతుందని హెచ్చరిస్తున్నారు.